KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
ఆదివారం 12 - 04 - 2026 పేజీలు : 16



# ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఆదిత్య వర్మ



**పాడేరు టౌన్ , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటిడిఏ (గిరిజన సంక్షేమ శాఖ) నూతన ప్రాజెక్ట్ అధికారిగా ఆదిత్య వర్మ శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన తిరుమాని శ్రీపూజ వారి నుండి అధికారకంగా ఆయన బాధ్యతల ను స్వీకరించారు. ఈ సందర్భంగా ముందుగా పాడేరు శ్రీ మోదకొండమా అమ్మ వారిని కుటుంబ సమేతంగా దర్శనం చుకున్న వారికి అమ్మ వారి ఆశీస్సులు పసుపు కుంకుమ అక్షింతలతో ఆశీర్వదించిన ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యస్వామి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నేరుగా ఐటిడిఐ కార్యాలయానికి చేరుకున్నారు. కార్యాలయ పరిపాలనాధికారి హేమలత పుష్పగుచ్ఛం ఇచ్చి సిబ్బందితో ఆయనకు ఘన స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన ప్రాజెక్ట్ అధికారి ఆదిత్య వర్మ కి కార్యా లయంలో వివిధ సెక్షన్లకు చెందిన అధికారులు సిబ్బంది పూల బొకేలతో పరిచయ కార్యక్రమం చేసుకున్నారు. ఆయన గిరిజన ప్రాంతంలో పని చేయడం గొప్ప వరమని, అధికారులకు సిబ్బందికి ఈ సందర్భంగా అభినందనలు తెలియ జేశారు. గిరిజన ప్రాంతాల్లోని గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను ప్రతి నిరుపేద కుటుం బం ఇంటికీ చేరేలా చూస్తానని హామీ ఇచ్చారు. అందుకు జిల్లా కలెక్టర్, జాయి ంట్ కలెక్టర్, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది తో సమన్వయం చేసుకొని వారితో కలిసి పని చేద్దామని తెలిపారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగు పరిచేందుకు,అలాగే మారుమూల ప్రాంతాల్లో నాణ్యమైన విద్య,వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని తెలిపారు. ఉపాధి అవకాశాలు గిరిజన యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణలు ఇప్పించి , వారికి మెరుగైన ఉపాధి అవకా శాలు అందించడంలో అన్ని శాఖల సమన్వయం అవసరమని, నిరుద్యోగ గిరిజన యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు. కార్యాలయ పని తీరులో పారదర్శకత పాటిస్తూ, గిరిజనుల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. గిరిజన ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి నా వంతు కృషి చేస్తానన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే

## ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ



**అనకాపల్లి టౌన్ , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా అనకాపల్లి భీముని గుమ్మం రైల్వే స్టేషన్ వద్ద మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ జ్యోతి రావుపూ లే విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఏపీయూ ఎఫ్ఐ డిసి చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ , హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు పాల్గొ న్నారు. రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సబ్బవరపు గణేష్ ఆధ్వర్యంలో పూలే విగ్రహా ఆవిష్కరణ లో భాగంగా పూలే విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనం తరం జయంతి కేకును కట్ చేసి పిల్లలకి అందించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ మహాత్మాజ్యోతి రావు పూలే భారతదేశంలో మహిళా విద్య, కుల నిర్మూ లన,అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త. మహారాష్ట్రకు చెందిన ఈయన, భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాలను స్థాపించారు. సత్యశోధక్ సమాజ్ ఏర్పాటు చేసి, కుల వివక్షకు వ్యతిరేకం గా, సమ సమాజం కోసం నిరంతరం శ్రమించారు. స్త్రీలకు విద్య అవసరమని బలంగా నమ్మి, దంపతులిద్దరూ కలిసి బాలికల పాఠశాలలు, రాత్రి బడులను ఏర్పాటు చేశారు. అంట రానితనం, కుల సోపానక్రమాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. 'సత్యశోధక్ సమాజ్'సత్య శోధకుల సమాజం ద్వారా దిగువ కులాల ప్రజల హక్కుల కోసం కృషిచేశారు. వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించారు, బాల్య వివాహాలను వ్యతిరేకించారు. సామాజిక సేవకు గుర్తింపుగా ఆయనకు మహాత్మా బిరుదు లభించింది అని అన్నారు. ఈకార్యక్రమం లో జోనల్ కమిషనర్ చక్రవర్తి,కూటమి నాయకులు పాల్గొన్నారు



బాండెడ్ లేబర్, హ్యూమన్ ట్రాఫికింగ్ నిర్మూలనలో

# పబ్లిక్ ప్రాసిక్యూటర్ల పాత్ర కీలకం

**పోలీస్ - ప్రాసిక్యూషన్ సమన్వయంతోనే**
**నేరస్థులకు కఠిన శిక్షలు : రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత**




**విశాఖ సిటీ , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** శనివారం స్థానిక షెరటన్ ఫోర్ పాయింట్స్ హోటల్‌లో జరిగిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ల సామర్థ్య పెంపుదల వర్క్‌షాప్ ను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వల న చేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వెట్టి చాకిరీ, మానవ అక్రమ రవాణా వంటి సామాజిక అన్యాయాలను సమూలంగా నిర్మూలించేందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పోలీస్ శాఖ సమన్వయంతో పనిచేయడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. చార్జ్ షీట్ దాఖలు చేసిన దశ నుంచే ప్రాసిక్యూటర్లు చురుకైన పాత్ర పోషిస్తేనే నిందితులకు కఠిన శిక్షలు పడతాయని తెలిపారు. నేరం జరిగిన వెంటనే 'గోల్డెన్ అవర్'లో ఫోరెన్సిక్ సాక్ష్యాధారాలు సేకరించడం ద్వారా కన్విక్షన్ రేటు పెరుగుతుందని వివరించారు. ఒంగోలులో ఇటీవల పోక్సో కేసులో తక్కువ కాలంలోనే 20 ఏళ్ల శిక్ష విధించడాన్ని అభినందిస్తూ, ఆపరేషన్ ట్రేస్ లో భాగంగా 900పిల్లలను వివిధ దేశాల్లో చిక్కుకున్న 180 మందిని కూడా రక్షించావని తెలిపారు. ఇదే దృఢసంకల్పంతో పోలీసులు, ప్రాసిక్యూటర్లు పనిచేయాలని సూచించారు. దర్యాప్తులో ఏఐ వంటి ఆధునిక సాంకేతికత వినియోగం పెంచాలని, పోలీస్ శాఖలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. వెట్టి చాకిరీ నుండి విముక్తి



3వ పేజీలో

# 17న ఉద్యోగుల గ్రీవెన్స్

## కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి

**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 :** ఈ నెల 17వ తేదీ శుక్రవారం ఉద్యోగుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ కార్యాలయ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో ఉదయం 10.30 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొంటారని తెలిపారు. ఉద్యోగులు తమ సమస్యలపై ఈ గ్రీవెన్స్‌లో దరఖాస్తులను అందజేయవచ్చని చెప్పారు. కాగా ప్రతీ నెలా మూడవ శుక్రవారం ఉద్యోగుల కొరకు ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్న సంగతి విదితమేనని అన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలు సమాజానికి స్ఫూర్తిదాయకం

## ఘనంగా నివాళులర్పించిన అనకాపల్లి పోలీసులు



**అనకాపల్లి టౌన్ , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ ఆదేశాల మేరకు, జిల్లా పోలీసు కార్యాలయంలో సామాజిక విప్లవకారుడు, "మహాత్మా" జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయన సేవలను స్మరించుకున్నారు. జిల్లా ఎస్పీ సూచనల మేరకు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి మాట్లాడుతూ. "భారత దేశంలో అక్షరాస్యత, ప్రత్యేకించి మహిళా విద్య కోసం పునాదులు వేసిన గొప్ప సంస్కర్త జ్యోతిరావు పూలే. కుల రహిత సమాజం కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిది అన్నారు." పూలే గారి ఆశయాలకు అనుగుణంగా సమాజంలోని బలహీన వర్గాలకు, మహిళలకు భద్రత కల్పిస్తూ, సామాజిక న్యాయాన్ని కాపాడటంలో అనకాపల్లి జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ ముందుంటుంది అని తెలిపారు. "చదువు ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని నమ్మిన ఆయన మార్గంలో నడుస్తూ, నేటి యువత విద్యతో పాటు ఉన్నత విలువలను అలవరుచుకోవాలి అని చెప్పారు." ఈ కార్యక్రమంలో అనకాపల్లి రూరల్ ఇన్స్పెక్టర్ జి.అశోక్ కుమార్, జిల్లా పోలీసు కార్యాలయ పరిపాలనా సిబ్బంది ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# పుస్తక పఠనమే సామాజిక మార్పుకు పునాది : డిఆర్ఓ హేమలత

**పార్వతీపురం ,(మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11** : పుస్తక పఠనమే సామాజిక మార్పుకు పునాది, మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తితో మార్పు సాధ్యం మని జిల్లా రెవెన్యూ అధికారి కె హేమలత అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన ఒక సదస్సులో ఆమె మాట్లాడుతూ సమాజంలో సమానత్వం, చదువు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలు, రచనలను చదవడం ద్వారానే సామాజిక మార్పు సాధ్యమవుతుందన్నారు.

### సతీసహగమనం వంటి దురాచారాలపై పోరాటం

జ్యోతిరావు పూలే కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, ఆ రోజుల్లో ఉన్న సతీసహగమనం వంటి దారుణమైన సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడారని వక్తలు గుర్తుచేశారు. భర్త చనిపోతే భార్యను



కూడా బలవంతంగా చితిపై పడవేసే ఆ కాలపు దారుణ పరిస్థితులను నేటి తరానికి వివరిస్తూ, అటువంటి విపత్కర పరిస్థితుల నుండి సమాజాన్ని మార్చడానికి పూలే దంపతులు ఎంతో కృషి చేశారని కొనియాడారు. సావిత్రీబాయి పూలేకు స్వయంగా చదువు నేర్పించి, ఆమె ద్వారా మరికొందరికి విద్యను అందించిన పూలే ఆలోచనా విధానం అద్భుతమని పేర్కొన్నారు. సమాజం ఒక సమానత్వ దిశగా వెళ్తుందంటే అది కేవలం చదువు వల్లే సాధ్యమని వారు స్పష్టం చేశారు.? నేటి తరం పిల్లల్లో కేవలం పాఠ్యపుస్తకాలు చదివి పాస్ అవ్వడమే లక్ష్యంగా ఉందని, కానీ గొప్ప రచనలను చదివే అలవాటు తగ్గిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. "పరీక్షల కోసం చదవడం వేరు, జీవితం కోసం చదవడం వేరు" అని పేర్కొంటూ, పిల్లల్లో చిన్నప్పటి నుంచే కథల పుస్తకాలు మరియు గొప్ప వ్యక్తుల ఆత్మకథలు చదివే అలవాటును తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. గాంధీజీ ఆత్మకథ వంటి పుస్తకాలు చదవడం ద్వారా వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని సూచించారు. జ్యోతిరావు పూలే స్వయంగా విలియం జోన్స్ వంటి గొప్ప రచయితల పుస్తకాలు చదివిన తర్వాతే సామాజిక ఉద్యమాల వైపు ప్రభావితులయ్యారని వక్తలు వివరించారు. మనం ఏ రంగంలో ఉన్నా వ్యాపారం, రాజకీయాలు లేదా మరేదైనా ఆ రంగంలో విజయం సాధించిన వారి అనుభవాలను పుస్తకాల రూపంలో చదవడం వల్ల జీవితంలో తప్పులను సరిదిద్దుకుని ముందుకు వెళ్లవచ్చని సందేశాన్నిచ్చారు. కార్యక్రమంలో బి.సి వెల్ఫేర్ అధికారి అప్పన్న, జిల్లా పౌర సంబంధాల అధికారి కె. బాల మాన్ సింగ్, కోప్పులవెలమ కార్పొరేషన్ డైరెక్టర్ గొట్టాపు వెంకట నాయుడు, నాగవంశం డైరెక్టర్ హనుమంతు శంకర రావు, కలెక్టరేట్ సూపరేంటెండెంట్ శ్రీరామమూర్తి, బి.సి రాష్ట్ర అధ్యక్షులు ఆర్. తిరుపతి రావు, కలెక్టరెట్ ఎ.ఓ చిన్నా రావు తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మ పూలేకు ఘన నివాళులు

**అనకాపల్లి టౌన్ , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** సామాజిక ఉద్యమకారుడు మహాత్మా పూలే జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించడం జరిగింది . స్థానిక సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగిన జయంతి కార్యక్రమంలో సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు జొన్నకోటచెన్న మూర్తి మహాత్మ పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు . ఈ సందర్భంగా చెన్న మూర్తి మాట్లాడుతూ అణగారిన వర్గాల బలహీనవర్గాల ముఖ్యంగా మహిళల విద్యాభివృద్ధికి ఆయా వర్గాల్లో చైతన్యం కలిగించడానికి తన జీవితకాలమంతా పోరాటం చేసిన మహనీయులు మహాత్మా పూలే అని కొనియాడారు మహనీయుల ఆశయ సాధన కోసంకృషి చేయడమే వారికి మనమిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు చిందాన కృష్ణ జొన్నకోట ఉమా శంకర ప్రసాద్ కార్యదర్శి పాల తీర్థపు రాజు సహాయ కార్యదర్శి ద్వారపూడి కృష్ణ సంఘం కసింకోట మండల ఇన్చార్జ్ రెబాక ప్రసాద్ సంఘ సీనియర్ సభ్యులు సూదికొండ మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణి



**కశింకోట , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** స్థానిక రాజీవ్ గాంధీ ఆర్.ఇ.సి.ఎస్ పాలిటెక్నిక్లో పాలీసెట్ శిక్షణా తరగతులకు హాజరు అవుతున్న సుమారు 120 మంది విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణి చేశామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. ఉమా శంకర్ తెలిపారు. విద్యార్థులు చక్కగా పాలీసెట్ ఎంట్రన్స్ పరీక్షకు ప్రిపేర్ అయ్యి, మంచి ర్యాంకులు సాధించాలని విద్యార్థులకు సూచన చేసారు. ఆర్.ఇ.సి.ఎస్ వినియిగాదారులు అయిన అనకాపల్లి, కశింకోట, మునగా పాక, సబ్బవరం, పరవాడ మండలాలకు చెందిన విద్యార్థులకు కళాశాలలో 50 శాతం అడ్మిషన్లు కేటాయించారని, వినియోగధారుల కోటాలో కూడా అడ్మిషన్ పొందే అవకాశం ఉంటుంది అని విద్యార్థులకు తెలియచేసారు. కార్యక్రమంలో అసోసియేట్ ప్రిన్సిపాల్ కె. శివ, జనరల్ సెక్షన్ విభాగాధిపతి శరగడం గణేష్, ఆఫీస్ సూపరింటెండెంట్ కె. శివరాం, అధ్యాపకులు పాల్గొన్నారు.

# నూకాంబిక అమ్మవారి హుండీ ఆదాయం రూ.80,17,580 లు



**అనకాపల్లి టౌన్ , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** ఉత్తరాంధ్రలోనే ప్రఖ్యాతిగాంచిన అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి హుండీ లెక్కింపు కార్యక్రమం శనివారం ఆలయ ప్రాంగణంలో దేవాదాయ శాఖ అధికారులు నిర్వహించారు. గత నెల మార్చి 11 నుంచి ఈనెల ఏప్రియల్ 10వ తేదీ వరకు 31 రోజులకు గాను ఈ లెక్కింపు జరిగింది. కాగా భక్తులు అమ్మవారికి కానుకల రూపంలో హుండీ ద్వారా 31 రోజులకు గాను రూ. 80లక్షల, 17 వేల 580లు నగదు గాను, 9 గ్రాముల 100 మిల్లీగ్రాముల బంగారం, 710 గ్రాముల వెండి సమర్పించుకున్నట్లు దేవాదాయ శాఖ ఉప కమిషనర్ ఎన్. సుజాత, జిల్లా సహాయ కమిషనర్ కేఎల్ సుధారాణి, దేవస్థానం చైర్మన్ పీలా నాగ శ్రీను, ఆలయ సహాయ కమిషనర్ వై శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, ఎర్రవరపు సంతోషి కుమారి నాగేష్ తదితరుల తోపాటు శ్రీవారి సేన సభ్యులు, ఆలయ అర్చకులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులకు గిరిజన ప్రాంతాల్లో ఫేస్ యాప్ నుండి మినహాయింపు ఇవ్వాలి : సి.పి.ఎం పార్టీ డిమాండ్

**జియ్యమ్మవలస , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** ఉపాధి హామీ పథకం పనికోసం వెళుతున్న కూలీలకు కొత్తగా ప్రవేశపెట్టిన ఫేస్ అటెండన్స్ వలన ఉపాధి కూలీలకు పెద్ద గుదిబండగా మారిందని సి పి ఎం పార్టీ అధ్యక్షులు కొల్లి గంగు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయమై అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఏజన్సీ మారు మూల గ్రామల్లో సిగ్నల్స్ ఉన్నాయా లేదా అని చూడాలన్నారు. టవర్స్ అయినా ఏర్పాట్లు చేయాలి అంత వరకూ ఈ యాప్ అమలు లో మినహా యింపు



అయినా ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉపాధి కూలీలు పని ప్రారంభానికి ముందు ఫేస్ యాప్ ద్వారా హాజరు వేస్తేనే పనిలో దిగాలి. పనికోసం వెళ్ళి సిగ్నల్స్ కోసం పడిగాపులు పడుతున్నా హాజరు కాకపోవడం వలన ఆందోళన చెందుతున్నారన్నారు. ఇంటి నుండి పని వద్ద కు చేరి నప్పటికి ,హాజరు పడకపోడం వలన నిరాశ నిస్పృహలకు గురవుతున్నారని అన్నారు. ముఖ్యంగా ఏజన్సీ గ్రామాల్లో పరిస్థితి దారుణంగా ఉందని,పనికి వెళ్లి గత రెండురోజులుగా హాజరు పడని వారు చాలా మంది ఉన్నారని తెలిపారు. ఈ విషయమై ప్రభుత్వం దృష్టి కి..తీసుకువెల్లినా, నిరసనలు వ్యక్త పర్చినా ప్రభుత్వం దిగిరావడం లేదని గంగునాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. హాజరు పడక పోతే, కూలీ డబ్బులు ఎలా వస్తాయని , ఆ. పనికి వెళ్లి కష్టపడితే వచ్చే డబ్బు తోనే కుటుంబ పోషణ చేసుకొనే వందల నిరుపేదలకు ఇదే ఆధారం గా పనికి వెళ్తున్న కూలీల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైన ప్రభుత్వాలు ఏజన్సీ ప్రాంతాలకు మినహా యింపు ఇవ్వక పోతే ప్రజాగ్రహానికి ప్రభుత్వాలు గురికాక తప్పదని హెచ్చరించారు.

# జ్యోతి రావు పూలే స్ఫూర్తితో కుల వివక్షను తరిమి కొడదాం

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రెడ్డి శంకరరావు



**విజయనగరం టౌన్ , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** సామాజిక ఉద్యమ నేత మహిళా విద్యా ప్రాధాత మహాత్మా జ్యోతి రావు పూలే 200 వ జయింతి సందర్బంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రెడ్డి శంకరరావు జ్యోతి రావు పూలే విగ్రహం కి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతు మహాత్మా జ్యోతి రావు పూలే బాలికావిద్యనుప్రోత్సాహించారు. సత్య శోధన సమాజం ఏర్పాటు చేసి కుల వివక్ష కు వ్యతిరేకంగా, సామాజిక న్యాయం కోసం అనగారిన ప్రజల అభివృద్ధి కోసం పోరాడిన మహా త్ముడు, వితంతు వివాహాలు ప్రోత్సహిం చినమహనీయుడు. భారత దేశంలో అనగారిన ప్రజల ఆశాజ్యోతి పూలే అని శంకరరావు అన్నారు. నేడు కేంద్రంలో ను, రాష్ట్రం లోను ఉన్న ప్రభు త్వాలు జ్యోతి రావు పూలె ఆశ యాలు నెరవేర్చ డం లేదు. సరికద దళితు లు, గిరిజనులు ,బలహీ న వర్గాలు ప్రజలు ఆర్ధికం గా నిలదోక్కు కునేందుకు ఎటువంటి ప్రోత్సాహం ఇవ్వడం లేదు. ఉన్న రిజ ర్వేషన్ లు కూడా తొలగిం చడానికి కుట్ర చేస్తు న్నారు. ఈ నేపథ్యం లో జ్యోతి రావు పూలే ఆశ యం సాధనకి ప్రజలే పో రాడాలని సిపిఎం పిలుపు నిస్తుందని అయన అన్నా రు. అయన తో పాటు ఈ కార్య క్రమం లో సిపిఎం నగర కమిటీ సభ్యులు బి.రమణ పాల్గున్నారు.

# జనసేన కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి



**నాతవరం , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు శనివారం ఘనం గా నిర్వహించారు. ఈ సందర్బంగా జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రాజాన వీరసూర్య చంద్ర పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సమాజంలో సమానత్వం, విద్యా ప్రాముఖ్యత, మహిళా సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. పూలే అంతరాని తనం, కులవ్యవస్థ నిర్మూలన కోసం పోరాడిన గొప్ప సామాజిక సంస్కర్త అని పేర్కొన్నారు. మహిళలకు విద్య అందించడంలో ఆయన చేసిన కృషి భారత సమాజానికి దిశానిర్దేశం చేసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జనసే న పార్టీ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు జరు గుతున్నాయని, అం దులో భాగంగా నర్సీపట్నం నియోజకవర్గం లో ఈ కార్యక్ర మాన్ని నిర్వ హించినట్లు తెలి పారు. బీసీ వర్గాల హక్కుల సాధన లో పూలే చేసిన కృషి ఫలి తం గానే నేటి రిజర్వేషన్ వ్యవస్థ అమలులో ఉందని వివరిం చారు. పూలే ఆలో చనలు, సిద్ధాంతాలు యు వతకు మార్గదర్శకమని, సమాజంలో మార్పు తీసుకు రావడానికి యువత ముందు కు రావాలని పిలు పునిచ్చారు. ఈ కార్యక్ర మంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు శేఖర్, మాకిరెడ్డి వెంకట రమణ, పూర్ణచందు అప్పా రావు తదితరులు పాల్గొ న్నారు.

# చింతపల్లి నియోజకవర్గం మళ్లీ పునరుద్ధరించాలి



**గూడెం / సీలేరు , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** గూడెం కొత్తవీధి మం డలం వంచుల పంచాయితీ విరవరం గ్రామంలో మళ్లీ చింతపల్లి నియోజకవర్గం పునరుద్దరించాలని గ్రామస్తులంతా మమేకమై తీర్మానించారు. పలువురు మాట్లాడుతూ చింతపల్లి ,గూడెం కొత్త వీధి, కొయ్యూరు మండలాల కలిపి చింతపల్లి నియోజకవర్గం ఏర్పాటు చేయాలని గ్రామస్తులంతా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. చింతపల్లి నియోజకవర్గం వచ్చేటట్లుగా అందరూ కలిసికట్టుగా ఉద్యమిద్ద మని వీరవరం గ్రామస్తులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పంచాయతీ యూత్ అధ్యక్షులు వనపల ఈశ్వరరావు, మహిళలు, యువత, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఓబీసీ ఆధ్వర్యంలో నర్సీపట్నంలో

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం వేడుకలు



**నర్సీవట్నం , ఏప్రిల్ 11 (మననులో మాట) :** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద బొడ్డేపల్లి చెరువు దగ్గర ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ ఓబిసి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కిల్లాడ వెంకట సత్యనారాయణ విచ్చేసి మొదటగా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి ఆయన మాట్లాడుతూ భారతదేశంలో మహిళా విద్య కుల నిర్మూలన మరియు అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త అని అయిన తన భార్య సావిత్రిబాయి పూలే తో కలిసి 1848లో పూణేలో మొదటిగా బాలికల కోసం పాఠశాల నిర్మించాలని అంతే కాకుండా 1873లో సత్యశోధక్ సమాజ్ ఏర్పాటు చేసి కుల వివక్ష వ్యతిరేకంగా సమ సమాజ కోసం శ్రమించారు అంతేకాకుండా బాల్య వివాహాలను వ్యతిరేకించారు ఈయన చేసిన సామాజిక సేవకు మహాత్మా అనే బిరుదు కూడా ఉందని వివరించడం జరిగింది ప్రోత్సహించారు ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ, బోలెం శివ, రాష్ట్ర నాయకులు గాదె శ్రీనివాస్, నర్సీపట్నం మండల అధ్యక్షులు నిద్ర శ్రీనివాసు, నాతవరం మండల అధ్యక్షులు సుబ్బి కుమార్ స్వామి,కాళ్ళ సుబ్బారావు, వెలగా జగన్నాథ్ ఓబిసి రాష్ట్ర నాయకులు నాయుడు, ఒబిసి నాయకులు ఆంజనేయమూర్తి తదితరులు పాల్గొన్నారు

## పబ్లిక్ ప్రాసిక్యూటర్ల పాత్ర కీలకం

**ఒకటి తరువాయి** పొందిన బాధితులకు కేంద్ర ప్రభుత్వం ?30,000 ఆర్థిక సహాయం అందించడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని పేర్కొన్నారు. విశాఖ పోలీస్ కమిషనర్ శ్రీ శంకబ్రత బాగ్చి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రాసిక్యూషన్ విభాగం మరియు ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ సంయుక్తంగా ఈ వర్క్‌షాప్ నిర్వహించాయని తెలిపారు. కనీస వేతనం కంటే తక్కువ చెల్లించడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 23 ప్రకారం బలవంతపు చాకిరీ కిందకు వస్తుందని గుర్తు చేశారు. కొత్త బిఎన్ఎస్ చట్టం ప్రకారం బాధితుల రక్షణకు ఇన్–కెమెరా ట్రయల్స్, ఆడియో –విజువల్ సాక్ష్యాల నమోదు చేపట్టాలని సూచించారు. మానవ అక్రమ రవాణా వ్యవస్థీకృత నేరమని, విదేశాల్లో ఉన్న నిందితులను ఎక్స్‌ట్రాడిషన్ ఒప్పందాలు, ఇంటర్‌పోల్ రెడ్ నోటీసుల ద్వారా పట్టుకునే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. నిందితుల ఆస్తులను జప్తు చేసి బాధితులకు పరిహారం అందేలా చూడాలని కోరారు.

# రాష్ట్రస్థాయి 7 ర్యాంకు సాధించిన కె .మధురామ్ శ్రీధర్ కు ఎమ్మెల్యే సన్మానం



**విమాడుగుల , ఏప్రిల్ 11 (మననులో మాట) :** మాడుగుల మండలం కేంద్రంలో, స్థానిక ఎమ్మెల్యే గారి కార్యాలయంలో మండల పరిషత్ పాఠశాల లో ఐదవ తరగతి చదువు తున్న ఖ.మధురామ్ శ్రీధర్ ఏపీ బిఆర్ఏ జి.సెట్ లో రాష్ట్ర స్థాయి ఏడవ ర్యాంక్ సాధించి నందుకు మాడుగుల నియోజకవర్గం శాసనసభ్యులు బండారు సత్య నారాయణ మూర్తి , కే మధురామ్ శ్రీధర్ కు మరియు ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు. ఎంఈఓ దేవుడమ్మ. ఉపాధ్యాయులు శ్రీను మాస్టర్ సత్య నారాయణ. పెద్దారు జలాశయం చైర్మన్ అద్దిపల్లి జగ్గారావు. టిడిపి మండల అధ్యక్షులు నందారపు సన్యాసిరావు. టిడిపి పట్నం అధ్యక్షులు పుప్పాల లక్ష్మీనారాయణ. టిడిపి కింతల పిఎసిఎస్ అధ్యక్షులు మరియు పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉందూరు దేవుడు. టిడిపి క్లస్టర్ ఇంచార్జి 3 వద్దే రాజకుమార్ .గాదిరాయి సర్పంచ్ జగన్నాధ రావు. మండలం ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది

# మహాత్మా జ్యోతిరావు పూలే నేటి యువతకి ఆదర్శం : గనిశెట్టి



**పరవాడ , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం లో మహాత్మా జ్యోతిరావు పూలే 200జయంతి పరవాడ సంత దగ్గర సిఐటియు ఆధ్వర్యంలో శనివారంజ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చిన సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి సత్య నారాయణ ఈ సందర్భంగా గని శెట్టి మాట్లాడుతూ గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అన్నారు. సామాజిక వేత్త, సంఘ సంస్కర్త, సమాజ సేవకుడు, మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప దేశభక్తి గల వ్యక్తి అని గని శెట్టి అన్నారు. పూలే 200వ జయంతిని నిర్వహి ంచి పూలే దంపతులుసమాజలో నిమ్నజాతి వర్గాలు, వెనుకబడ్డ వర్గాల అభ్యున్నతికీ విద్యభివృద్ధికి విశేషంగా పనిచేసారని నివాళులు అర్పించారు. పూలే, అంబేద్కర్ వంటి మహనీయులకు జయంతి వర్ధంతిలకు పూలదండలతో నివాళులు అర్పించడం అంటే నేటి యువ త వారి ఆదర్శాలను తెలియజేయడమే అన్నారు. మన దేశానికి స్వాతంత్ర వచ్చి 78 సంవత్స రాలు నిండినప్పటికీ అట్టడు గున ఉన్న ఆయావర్గాల ఇం కా దారిద్ర్య రేఖకు దిగువనే ఉన్నారని తెలిపారు. పాలకు లు చిత్త శుద్ధి లేకపో వడమే ఇందుకు కారణమని వీటిని అదిగమించడానికి ప్రభుత్వాలు కృషి చెయ్యాలని విజ్ఞప్తి చేశా రు. ఈ కార్యక్రమంలో సిఐటి యు నాయకులు పెంటి బోయి న అప్పలరాజు, సుందరపు శ్రీనివాసరావు, పి రాం బాబు,కే లక్ష్మి, సిహెచ్ రమ ణమ్మ, ఎస్ కృష్ణఅప్పారావు, శ్రీను, ఈశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## అధైర్య పడవద్దు వైఎస్సార్ పార్టీ అండగా ఉంటుంది

- కార్యకర్తల బాధిత కుటుంబాలను పరామర్శించిన డిప్యూటీ సి.ఎం పుష్పశ్రీ వాణి



**జియ్యమ్మవలస , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** అధైర్యపడవద్దు వైఎస్సార్ పార్టీ అండగా ఉంటుందని మాజీ డిప్యూటీ సీఎం పాముల పుష్ప శ్రీవాణి హామీ ఇచ్చారు. శనివారం ఉదయం కొమరాడ మండలం మాదలంగి, రావికోన గ్రామాలలో ఇటీవల అకాలంగా మృతి చెందిన వైఎస్సార్ పార్టీ కార్యకర్తల ఇంటికి పరామర్శలకు వెళ్లారు. ఇంటిలో పెద్ద దిక్కుగా ఉండే మనిషి అకాలంగా కుటుంబాన్ని విడిచి పెట్టడం బాధాకరమైన విషయమన్నారు. దీనిపై అధైర్యపడి అందోళన చెందనవసరం లేదన్నారు. కార్యకర్తలుగా పార్టీ కి వారెంత సేవలు అందించారో తెలుసని నేడు వారు లేక పోవడం,ఆ కుటుంబానికి , పార్టీకి కి కుడా తీరని లోటని అన్నారు. కుటుంబ సభ్యులకు ఎప్పుడు ఏ అవసరం ఉన్నా స్థానిక నాయకులు ద్వారా తమ దృష్టి కి తీసుకువస్తే సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని సూచించారు.ఆమె వెంట మండల కన్వీనర్,ఎంపీపీ, ఎంపీటీసీలు,మాజీ సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘణంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలు



**జియ్యమ్మవలస , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** భారతీయ జనతా పార్టీ ఓ.బి.సి.మోర్చా అధ్యక్షులు పొట్నూరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కొమరాడ లో శనివారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘణంగా నిర్వహించారు.మహాత్మా జ్యోతిబా పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి బిజెపి నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొమరాడ మండల అధ్యక్షులు ద్వారపు రెడ్డి సురేష్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ మహాత్మ జ్యోతి బాపూలే 1827 ఏప్రిల్ 11 మహారాష్ట్ర పూణేలో జన్మించారని అన్నారు. అంటరానితనాన్ని కుల వ్యవస్థ నిర్మూలన కోసం,మహిళల ఉద్ధరణ కోసం కృషి చేశారని, అణగారిన వర్గాలను అభ్యున్నతి కోసం పనిచేశా రన్నారు. విద్యార్థులు, అటువంటి మహనీయుల త్యాగాల ను, సేవలను స్మరించుకోవాలని అన్నారు. విద్యార్థులతో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని సురేష్ కుమార్ అన్నారు. అనంతరం మహాత్మ జ్యోతిరావు పూలే గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ ,ద్వితీయ స్థానాలలో నిలిచిన వారికి బిజెపి నాయకులు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా మండల జనరల్ సెక్రెటరీ బరాటం కిరణ్ కుమార్, ఏ.ఎం.సి డైరెక్టర్ ఎన్. శ్రీనివాసరావు,బోటు అనిల్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు

# ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు ప్రతి ఇంటికి అందించడమే కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యం

**ఆముదాలవలస , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** నియోజకవర్గంలో ఆమదాలవలస మండలం వంజంగిపేట గ్రామంలో గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు నిర్మించిన రూ.7 లక్షల విలువైన =ఔా మంచి నీటి సరఫరా పథకాన్ని శనివారం ఘనంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి ఆమదాలవలస శాసనసభ్యు లు మరియు రాష్ట్ర PUC చైర్మన్ కూన రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికి శుభ్రమైన త్రాగునీరు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ముఖ్యంగా వేసవి కాలంలో



తలెత్తే నీటి కొరత సమస్యలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. ఈ కొత్త నీటి పథకం ద్వారా వంజంగి పేట గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు పూర్తిగా తగ్గిపోతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను మెరుగు పరచడం కొనసాగు తుందని పేర్కొన్నారు. ఈ పథకం గ్రామం లో ఆరోగ్యకరమైన జీవన విధానానికి దోహదం చేస్తుందని తెలి పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పిరుకట్ల విశ్వ ప్రసాద్, డీసీసీబీ చైర్మన్ ఎస్. సూర్యం, మండల అధ్యక్షులు నూకరాజు, నారాయణ పురం ప్రాజెక్ట్ చైర్మన్ ఎస్. దిల్లేశ్వరరావు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్ర శేఖర్ , తమ్మినేని సుజాత మాజీ సర్పంచ్ పైడి లక్ష్మీ తదితర కూటమి నాయకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ది మాజీ స్పీకర్ తమ్మినేని



**ఆమదాలవలస , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ స్పీకర్ శ్రీకాకుళం జిల్లా వైస్సార్ పార్టీ పార్లమెటరీ సమన్వయ కర్త తమ్మినేని సీతారాం మెట్టక్కివలస పరిధిలో అమ్మనగర్ చెందిన బగాది ధర్మారావు మాస్టర్ ఇటీవల మృతి చెందారు అదేవిధంగా చింతాడ వార్డు కు చెందిన గుండ లోకేష్ తండ్రి గుండ తవుడు ఇటీవల మరణించారు ఆయా కుటుంబాలను శనివారం తమ్మినేని సీతారాం పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు ఆ కుటుంబాలను వాదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రోటరీ ఐ హాస్పిటల్ పునః ప్రారంభం

**అనకాపల్లి టౌన్ , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** ఏ ఎం ఏవీఎం రోటరీ ఐ హాస్పిటల్ ని శనివారం పునః ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ జిల్లా గవర్నర్ కళ్యాణ్ చక్రవర్తి, రోటరీ పాస్ట్ గవర్నర్లు ఎం వెంకటేశ్వర రావు, కిషోర్ కుమార్, విశ్వనాథం, అనకాపల్లి వర్తక సంఘం కార్యదర్శి కొణతాల లక్ష్మీ నారాయణ (పెదబాబు,) అధ్యక్షులు తమ్మన రఘుబాబు, ఏ ఎం ఏ వి హాస్పిటల్ అధ్యక్షులు సుంకర వెంకట రంగారావు, కార్యదర్శి బొడ్డేడ రామ అప్పలనాయుడు, ఐ ఆపరేషన్ డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి , ముఖ్య అతిథులుగా విచ్చేసారు. ఐ హాస్పిటల్ నూతన చైర్మన్ బుద్ధ రమణాజి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. రోటరీ అధ్యక్షులు బుద్ధ శ్రీనివాసరావు తదితరుల సమక్షంలో ప్రార్థనతో ప్రారంభించి జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా వర్తక సంఘ కార్య దర్శి కొణతాల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ. ఆసుపత్రి నిర్వహణ మరలా ఆగకుండా జరగాలని కావలసిన నిధులను సమకూర్చుకోవాలని రోటరీ క్లబ్‌ను కోరారు, అదేవిధంగా ఫాస్ట్ గవర్నర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నిధులు సమకూర్చుకోవాలని మంచి కార్యక్రమాలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఐ హాస్పిటల్ కో చైర్మన్ కడిమి శెట్టి సతీష్,రాజేశ్వర్ ప్రసాద్, అచ్యుత రామయ్య,కే ఎల్ ఎం కుమార్ మాట్లాడారు. రోటరీ ఐ హాస్పిటల్ నందు ప్రతి శనివారం మధ్యాహ్నం రెండున్నర గంటలకు ఓపి ప్రారం భించడం జరుగుతుంది,ఆపరేషన్ అవసరమైన వాళ్ళని ఆదివారం ఉదయం ఆపరేషన్ చేసి ఉచితంగా మందులు కళ్ళజోడు ఇవ్వడం జరుగుతుంది అని హాస్పిటల్ చైర్మన్ రమణాజి అన్నారు



# మాడుగులలో జ్యోతిరావు పూలే 1౯౯ జయంతి వేడుకలు

**విమాడుగుల , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను శనివారం మాడుగుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు.దేశవ్యాప్తంగా మన రాష్ట్రంగా పార్టీ ఆదేశాల మేరకు ప్రతి జిల్లాలోని మండలాలు ఈరోజు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు జరుపుకున్నారు . ఈ సందర్భంగా టిడిపి నాయకుడు పుప్పాల అప్పలరాజు మాట్లాడుతూ 200 సంవత్సరాల క్రితమే భారతదేశం నుండి అసమానతలు అంటరానితనం ఇలాంటి వాటి మీద పోరాటం చేసి ప్రజల్లో చైతన్య పరిచి ఒక సంఘసంస్కృతిగా ఒక విద్యావేత్తగా మారి దేశానికి ఎంతో సేవ చేశారు వారి సేవలు ఈ సందర్భంగా మనం స్మరించుకొని ఆయన అడుగుజాడల్లో నడవడానికి మన వంతుగా మనం కూడా అందరం ప్రయత్నం



చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పల అప్పలరాజు. టిడిపి మండల అధ్యక్షులు నందారపు సన్యాసిరావు. టిడిపి మండల కార్యదర్శి పుప్పాల రమేష్. కోఆపరేటివ్ సొసైటీ చైర్పర్సన్ కోట్నాలు త్రినాధరావు. ఢిల్లీ నానాజీ. మార్వాడి ఈశ్వరరావు. ఆసుపత్రి కమిటీ సభ్యులు లెక్కల కాశి బాబు. ఎండే నాయకులు పాల్గొన్నారు.

# దోమ తెరలు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్



**జియ్యమ్మవలన , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** పార్వతీపురం మన్యం జిల్లా, గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం నాడు సచివాలయం ప్రాంగణంలో దోమతెరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే గౌరవ తోయక జగదీశ్వరి హాజరై ప్రజలకు దోమతెరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణలో దోమతెరల వినియోగం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులను అరికట్టడానికి ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి భాస్కర రావు, ఏఎంసి చైర్ పర్సన్ కద్రక కళావతి, మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, అరకు పార్లమెంట్ సహాయ కార్యదర్శి తాడంగి రామా రావు, మాజీ కన్వీనర్ పాడి సుద ర్శన్ రావు, తోటపల్లి దైవస్థానం డైరెక్టర్ ఆరిక జానకి, ఎంపిడిఓ శ్రీనివాసరావు, తహసీల్దార్ శేఖరం, ఎస్ఎంసి చైర్మన్ సొంటేనా రాజేష్, యూనిట్ ఇన్ ఛార్జ్ చిన్నా, రామా రావు, శివ, లోవరాజు, రాజేష్, మనోహర్, తాడికొండ పి హెచ్సి వైద్యులు మండంగి బుద్దేశ్వర రావు, కూటమి నాయకులు, కార్య కర్తలు, వైద్య సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



# ధర్మవరం హైస్కూల్ లో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

**ఎస్. రాయవరం , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** ఎస్. రాయవరం మండలం ధర్మవరం-అగ్రహారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఎస్. అచ్యుత్ కుమార్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పూలే విగ్రహ దాత అప్పలనాయుడు మాస్టర్ ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పాఠ శాల హెచ్ ఎంఎంఎన్ఎస్ ప్రశాంతి మాట్లాడుతూ జ్యోతిరావుపూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలన కోసం పనిచేసారని, మహిళోద్ధరణకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి అన్నారు. పూలే జన్మదినం సందర్భంగా గ్రామానికి చెందిన మైచర్ల అప్పారావు ఉపాధికూలీలుకు మజ్జిగ ప్యాకెట్ లను అందచేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,తాజా మాజీ సర్పంచ్ కె.మాణిక్యం, తెలుగుయువత అధ్యక్షుడు సుంకర శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు బండి నాగేశ్వరరావు,నగిరెడ్డి అప్పారావు జనసేన మండల నాయకులు లంకా సంతోష్, గజివెల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల శ్రమను దోచుకుంటున్న పరిశ్రమల యాజమాన్యాలు

**- హెచ్పిసిఎల్ లో కాంట్రాక్టర్ల హవా**
**- పనికి తగ్గ సమాన వేతనం అమలు కావడం లేదు**
**- ప్రభుత్వ నిబంధనలకు తూట్లు**
**- హెచ్పిసిఎల్ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి**
**- మౌలిక సదుపాయాల కల్పనలో యాజమాన్యం విఫలం**
**- కుర్చీలకే పరిమితమవుతున్న ప్రభుత్వ కార్మిక శాఖ అధికారులు**
**- ప్రజాభిప్రాయ సేకరణలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయి...?**
**- స్థానికులకు సి ఎస్ ఆర్ నిధులు కరువు**



**మల్కాపురం ( కే ఉదయ్ కుమార్, ఏప్రియల్ 11 (మనసులో మాట) :** విశాఖపట్నం పారిశ్రామిక ప్రాంతం అని చెప్పుకోవడమే తప్ప నిరంతరం అసంఘటిత కార్మికులకు అన్యాయమే జరుగుతుంది. ముఖ్యంగా హెచ్పిసిఎల్, హిందుస్థాన్ షిప్ యార్డ్, కోరమండల్ ఇంటర్నేషనల్, తదితర భారీ పరిశ్రమలు ఉన్నప్పటికీ ఈ పరిశ్రమల్లో అసంఘటిత కార్మికుల గా పనిచేస్తున్న కార్మికుల కష్టాన్ని యాజమాన్యం దోచుకుంటుందని చెప్పాలి. ఎందుకంటే ముఖ్యంగా హెచ్పిసిఎల్ కర్మాగారంలో ప్రభుత్వ నిబంధన లు పక్కనపెట్టి కార్మికుల చమటను దోచుకుంటున్నారని చెప్పాలి. పనికి తగ్గ సమాన వేతనం చెల్లించకుండా ఇతర రాయితీలను చెల్లించకుండా కార్మికుల కష్టాన్ని గుత్తేదారులు దోచుకుంటున్నారని చాలామంది అసంఘటిత కార్మికులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హెచ్పిసిఎల్ కర్మాగారంలో ఒకవైపు స్థానిక గుత్తేదారులు మరోవైపు విస్తరణ పనుల కోసం ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన గుత్తేదారులు కూడా అసంఘటిత కార్మికుల ఆవేదనను అర్థం చేసుకోకుండా వారి శ్రమను దోచుకుంటున్నారన్న వాదనలు గట్టిగా వినబడుతున్నాయి. స్థానిక గుత్తేదారులైతే (కాంట్రాక్టర్లు) మరీ దారుణంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అసంఘీతిత కార్మికులతో పనులు చేయించుకుంటూ పనికి తగ్గ సమాన వేతనం చెల్లించకపోవడంతో కార్మికులు దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. చాలీచాలని జీతాలతో జీవనం గడుపుతూ ఒక వైపు తమ పిల్లలను చదువులు మరోవైపు ఇంటి ఖర్చులు తో సతమతమవుతూ మధ్యతరగతి కుటుంబీక కార్మికులు చాలా అవస్థలు పడుతున్న సందర్భాలు లేకపోలేదు. ఆర్థికపరంగా చిక్కులు వచ్చినప్పుడు చేసిన అప్పులు తీర్చలేక సతమతమవుతున్నారు. 2015లో ప్రజాభిప్రాయ సేకరణలో ఇచ్చిన హామీలు.....హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ విస్తరణ పనుల్లో భాగంగా 2015 వ సంవత్సరంలో అప్పటి (ప్రజా ప్రతినిధులతో) శాసనసభ్యులు పార్లమెంటు సభ్యులు, శాసన మండల సభ్యులు, తోపాటు జిల్లా కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్, పోలీస్ కమిషనర్‌హో ఇతర రెవెన్యూ శాఖకు సంబంధించిన అధికారులతో పాటు హెచ్పీసీఎల్ ఉన్నతాధికారులు కూడా పాల్గొనడం జరిగింది. ఈ ప్రజా అభిప్రాయ శాఖలో స్థానిక ప్రజాసంఘాల నాయకులు, కార్మిక సంఘ నాయకులు తో పాటు ప్రజల కూడా పాల్గొనడం జరిగింది. వీరందరి సూచనల మేరకు ఈ ప్రజా అభిప్రాయ సేకరణలో హెచ్పిసిఎల్ యాజమాన్యం కొన్ని హామీలను గుప్పిస్తూ స్థానిక యువతకు ఉపాధితో పాటు, పనికి తగ్గ సమాన వేతనం, తోపాటు అసంఘటిత కార్మికులకు, సామూహికంగా భోజనాలు చేసేందుకు షెడ్లు నిర్మిస్తామని, మంచినీటి సౌకర్యం , సౌచాలయాలు అందుబాటులో ఉంచుతామని హామీలు ఇవ్వడం జరిగింది. అదే కాకుండా ప్రధాన రహదారి కి ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా అతి భారీ వాహనాలను రహదారిపై నిలపకుండా సంస్థలోనే పార్కింగ్ చేసుకునే విధంగా స్థలాన్ని కూడా ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. మరి ఈ హామీలన్నీ ప్రస్తుతం ఎక్కడ కూడా అమలు కాకపోవడం సంస్థ ఉన్నతాధికారుల పని పనితీరుకు అద్దం పడుతుంది. ఈ సమస్యలపై అసంఘ టిత కార్మికులు ఎవరైనా ప్రశ్నిస్తే వారిని ఉద్యోగం నుంచి తొలగిస్తామంటూ గుత్తేదారులు చెప్పడం కోసమెరుపు.



దేవర అప్పలరాజు



ఆర్ లక్ష్మణ్ మూర్తి

### కాలుష్యంతో స్థానిక ప్రజలు పలు ఇబ్బందులు.....

హెచ్పీసీఎల్ కర్మాగారం నుంచి వెలువడుతున్న కాలుష్యం వల్ల స్థానిక ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఈ కాలుష్యం వలన శ్వాస కోస ఇబ్బందులతో పాటు, చర్మవ్యాధులు ఇతరత రుగ్మతలకు గురి అవుతున్నారు. ఇటువంటి సమస్యలపై స్థానిక ప్రజలు చాలా సంవత్సరాల క్రితం సంస్థ యాజమాన్యాన్ని ప్రశ్నించగా కొంత ఉపశమనంగా ఇక్కడ ఉన్న ఏడు వార్డులలో కొండవాలు ప్రాంతాలలో వైద్య సౌకర్యం కల్పిస్తూ ఒక మొబైల్ వ్యాన్తో స్థానిక ప్రజలకు వైద్య చికిత్సతో పాటు మందులు కూడా ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. రాను రాను సంస్థ అధికారుల నిర్లక్ష్యానికి ఈ సౌకర్యం కూడా కనుమరుగైపోయింది.

### కుర్చీలకే పరిమితం అవుతున్న ప్రభుత్వ కార్మిక శాఖ అధికారులు........

పరిశ్రమల్లో అసంఘటిత కార్మికులకు ఎటువంటి సమస్యలు వచ్చిన వాటిని పరిష్కరించవలసిన ప్రభుత్వ కార్మిక శాఖ అధికారులు తమ కుర్చీలకే పరిమితమై పట్టించుకోకపోవడంతో పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. మీరు కూడా కాంట్రాక్టర్లతో లాలూచీ పడుతున్నారా అన్న వాదనలు ఎన్నో ఉత్పన్నమవుతున్నాయి. దీంతో కార్మికుల సమస్యలు మరింత అధికమవుతున్నాయి. ఈ శాఖ అధికారులు కేవలం ఉద్యోగరీత్యా తమ తమ కార్యాలయాల్లో కుర్చీలకే పరిమితమై పరిశ్రమల్లో ఎటువంటి తనిఖీలు చేయకుండా రికార్డులను పరిశీలించకుండా ఉద్యోగం చేస్తున్నాము! జీతం తీసుకుంటున్నాం! అనే ధోరణితో వ్యవహరించడంతో వివిధ పరిశ్రమల్లో కార్మికులు ఎండలకు వానలకు తలవంచి పనిచేస్తున్న వారికి చివరకు అన్యాయం జరుగుతుందని పలువురు కార్మికుల తోపాటు కార్మిక సంఘ నాయకులు తమ ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు. పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న కర్మాగారాల్లో అసంఘటిత కార్మికుల ఉద్యోగ భద్రత మరింత కరువైంది. కాంట్రాక్టర్లు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం అసంఘటిత కార్మికులకు పనికి తగ్గ సమాన వేతనం చెల్లించకుండ పని సమయాలను పాటించకుండా కార్మికులకు అన్యాయం చేస్తున్నారు. అసలు ఇంటి కార్మికులు తమ సమస్యలపై ప్రశ్నిస్తే ఉద్యోగం నుంచి తొలగిస్తామని గుత్తేదారులు చెప్పడం చాలా అన్యాయం. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు ఆశించిన కార్మిక కర్షకులకు చేసిన పని గుర్తింపు ఇవ్వాలని, దేశ ప్రగతికి వీరే పునాదులని ఆయన అభివర్ణించారని, తెలుగుదేశం పార్టీ ఆశయాల పై ప్రజా పాలకులు దృష్టి సారించి, కర్మాగారాల యాజమాన్యాలతో సంప్రదింపులు చేసి అసంఘటిత కార్మికులకు న్యాయం చేయాలి..

## మెడికల్ విద్యార్థుల రక్తదానం..స్ఫూర్తిదాయకం



**పాడేరు టౌన్,ఏప్రిల్ 11 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలో గల వైద్య కళాశాల ఆవరణంలో శనివారం వైద్య విద్యార్థులు రక్త దానం చేసి వారి స్ఫూర్తిని చాటుకున్నారు. జిల్లాలోని రక్తపు నిలువలు పెంచేందుకు అత్యవసర పరిస్థితిలో ప్రాణా పాయంలో ఉన్న వారి ప్రాణాలను కాపాడేందుకు వైద్య విద్యార్థులు రక్తదానం చేయడం స్ఫూర్తిదాయకమని పలువురు వర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి వైద్య కళాశాల ప్రధాన చార్యులు డాక్టర్ పి వెంకటేశ్వరులు ప్రారంభించారు. అనంతరం ప్రొఫెసర్ డాక్టర్ రాజీవ్ మాట్లాడుతూ జిజిహెచ్ లో రక్తపు నిలువలు తగ్గడంతో అత్యవసర పరిస్థితుల్లో వైద్య కళాశాల ప్రధాన చార్యులతో సంప్రదించి ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించామని అన్నారు. ఈ రక్తదాన శిబిరం నిర్వహించుకునేందుకు ప్రధానచార్యులు ఎంతగానో సహకారం అందించాలని మొదటి సంవత్సరం,ద్వితీయ సంవత్సరం వైద్య విద్యార్థులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేస్తున్నారని అన్నారు. రక్తదానం చేసి ప్రాణాపాయంలో ఉన్న రోగుల ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు. రక్తదానం ఒక అలవాటుగా తీసుకొని ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కోరారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పాడేరు శాఖ రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్తపు నిలువలు పెంచేందుకు కృషి చేస్తుందని అన్ని శాఖల అధికారులు స్వచ్ఛంద సంస్థలు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని అన్నారు. అన్ని రకాల వైద్య పరీక్షలు చేసిన తర్వాతే పరిమితికి మించి రక్తం ఉంటేనే తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ రక్తదాన శిబిరానికి 26 యూనిట్లు రక్తాన్ని సేకరించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ గంగరాజు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగరాజు, కోశాధికారి సూర్యారావు,కార్యవర్గ సభ్యులు ప్రసాద్ నాయుడు,రవి, శ్రీనివాస్,జయలక్ష్మి జిల్లా కోఆర్డినేటర్ పూర్ణ సిబ్బంది వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## శక్తి యాప్ మహిళలకు మరియు పిల్లలకు రక్షణ కవచం



**అమదాలవలస , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** శక్తి టీం 2, ఆమదాలవలస సర్కిల్ ఇంచార్జ్ తమ్మినేని అమ్మాజీ, ఆమదాలవలస పట్టణం లక్ష్మినగర్ ఎంపీపీ స్కూల్ నందు సుమారు 100 మంది విద్యార్థులు కు ఈరోజు శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవడం గురించి, మహిళలకు పిల్లలకు ఏవిధంగా ఈ యాప్ ఉపయోగ పడుతుంది అనే విషయాన్ని తెలియజేస్తూ అవేర్నెస్ మీటింగ్ నిర్వహించబడినది, ఈ ప్రోగ్రాం ముఖ్యంగా బాల బాలికలు వారి యొక్క స్వీయ రక్షణ నిమిత్తము, ఏదైనా ఇబ్బందికర పరిస్థితులు ఎదురైనప్పుడు వారికి సహాయంగా పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్స్ గూర్చి, మరియు నేషనల్ హైవే మరియు రూరల్ రోడ్లపై ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్లు ధరించాలని, విధిగా లైసెన్స్ తీసుకోవాలని, మైనర్లు డ్రైవింగ్ చేయడం నేరం, ప్రమాదాలు చెప్పి రావు గనక, మద్యం సేవించి వాహనం నడుపుట ప్రమాదం, హెల్మెట్లు ధరించడం వలన ఉపయోగాలు గూర్చి ఎవేర్నెస్ ప్రోగ్రాం, కల్పించారు ఈ కార్యక్రమం లో శక్తి టీమ్ ఇంచార్జి ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ తమ్మినేని అమ్మాజీ , ఎంపీపీ స్కూల్ హెచ్ ఎమ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు,

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే

**- మాజీ మంత్రి , శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు**



**కశింకోట , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని మాజీ మంత్రి, భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు తెలిపారు. కశింకోట మండలం పెరంటలపాలెం గ్రామంలో సామాజిక తత్వవేత్త నవయుగ వైతాళికుడు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు.రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనకాపల్లి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ విచ్చేసి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు .

ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ 19 వ శతాబ్దపు భారతదేశం యొక్క అణచివేత సామాజిక నిర్మాణానికి సవాల్ చేయటానికి తన జీవితాన్ని అంకితం చేసిన సంఘసంస్కర్త గొప్ప ఆలోచనపరుడు పూలే అన్నారు. ఆ రోజుల్లో భారతదేశ బాలికల కోసం ప్రత్యేకించి ఒక పాఠశాలను ప్రారంభించడం భారతదేశంలోని మొట్టమొదటి వ్యక్తి విద్య యొక్క విస్త్రీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా ఈయనే అంతరానితనం కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిలోద్ధారణకు కృషి చేశాడు అని చెప్పారు పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ జాతి వివక్ష లేని సమసమాజ స్థాపన కోసం జీవితం మొత్తాన్ని అంకితం చేసిన మహానుభావులు అని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొంతిని శ్రీనివాసరావు, జిల్లా తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి ఉగ్గిని రమణమూర్తి, సిద్దిరెడ్డి శ్రీనివాసరావు, గొంతినీ చిరంజీవి, కలిగట్ల సింహాద్రి, బుదిరెడ్డి గంగయ్య, కూటమి నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా జ్యోతి రావు పూలే 199వ జయంతి వేడుకలు

**- ఓ.బి.సి కాంగ్రెస్ జిల్లా చైర్మన్ బొంతు రమణ ఆధ్వర్యంలో ఘన నివాళి**



**నర్సీపట్నం , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** సామాజిక సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు పట్టణంలో ఘనంగా జరిగాయి. అనకాపల్లి జిల్లా ఓబీసీ కాంగ్రెస్ చైర్మన్ బొంతు రమణ ఆధ్వర్యంలో శనివారం పెదబొడ్డేపల్లి బైపాస్‌లోని చెరువువద్ద పూలే విగ్రహానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ డీసీసీ అధ్యక్షులు మీసాల సుబ్బన్న మాట్లాడుతూ కుల వివక్ష అంటరానితనం మహిళలపై అణచివేతపై పూలే చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. మహిళా విద్యకు శ్రీకారం చుట్టిన తొలి సంఘ సంస్కర్తగా, వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. ఆయన చూపిన సమానత్వ బాట ఈ తరానికి ఆదర్శం అని సుబ్బన్న కొనియాడారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నంగిన రమణ మాట్లాడుతూ, పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని సమాజంలో సమానత్వం నెలకొల్పడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ధ, జిల్లా సంయుక్త కార్యదర్శి అధికార చిన్నారావు, లోవరాజు, రాజాన రాజు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా పూలే ఆశయాలను కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# పిఫోర్ భాగస్వామ్యంలో అదానీ గంగవరం పోర్టుకు అవార్డు



**మల్కాపురం , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** భారతదేశంలోని అత్యంత లోతైన మరియు అత్యంత ఆధునిక ఓడరేవులలో ఒకటైన అదానీ గంగవరం పోర్ట్ 'బంగారు కుటుంబం' చొరవలో భాగంగా పి-ఫోర్ (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్ పార్ట్‌నర్‌షిప్) ప్రోగ్రామ్ కింద ప్రభావవంతమైన కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్) కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ భాగస్వామ్యానికి గాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి ప్రశంసా పురస్కారాన్ని అందుకుంది. ప్రభుత్వం, ప్రైవేట్ రంగం మరియు పౌరులను ఏకతాటిపైకి తీసుకువచ్చి, అణగారిన కుటుంబాలను ఉన్నతీకరించడానికి ,మరియు స్థిరమైన జీవనోపాధి అభివృద్ధిని సాధ్యం చేయడానికి దోహదపడే పి యం నమూనా ద్వారా, శూన్య పేదరికం మరియు సమ్మిళిత వృద్ధికి మద్దతునిస్తూ, స్వర్ణ ఆంధ్ర విజన్-2017కు అదానీ గంగవరం పోర్ట్ చేసిన కృషిని ఈ గుర్తింపు చాటుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్.. డోల బాల వీరాంజనేయ స్వామి, భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధీర ప్రసాద్ (ఐఏఎస్) లతో కలిసి ఈ అవార్డును లాంఛనంగా ప్రదానం చేశారు. స్థానిక సంఘాలు మరియు ప్రభుత్వ సంస్థలతో సన్నిహిత సహకారంతో అమలు చేసిన విద్య, మహిళా సాధికారత, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్య సంరక్షణ మరియు జీవనోపాధి పెంపుదల వంటి లక్షిత సిఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా బంగారు కులుంబం లబ్ధిదారుల కుటుంబా లకు మద్దతు ఇవ్వడంలో పోర్ట్ పోషిస్తున్న చురుకైన పాత్రను ప్రముఖులు ప్రశంసించారు. ఈ సందర్భంగా అదానీ గంగవరం పోర్ట్ లిమిటెడ్ యాజమాన్యం మాట్లాడుతూ, వినూత్నమైన మరియు సమ్మిళిత ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యాల ద్వారా సున్నా పేదరి కాన్ని సాధించాలనే ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా తమ సీఎస్ఆ సీఎస్ఆర్ కార్యక్ర మాలను అనుసంధానిస్తూ, బాధ్యతా యుతమైన వృద్ధి, సమాజ కేంద్రీకృత అభివృద్ధికి అదానీ గంగవరం పోర్ట్ కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు.

# ఘనంగా 90వ కిషన్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

### అల్లూరి జిల్లా కిషన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పాంగి గంగాధర్



**అరకులోయ , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకాంగ్రెస్ కమిటీ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి మరియు కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు కామన్న ప్రభాకర్ లఆదేశాల మేరకు అరకులోయ నియోజకవర్గం డుంబ్రిగూడ మండలం లైగండ పంచాయతీ పనసపుట్ గ్రామంలోఅల్లూరి జిల్లా కిషన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పాంగి గంగాధర్ ఆధ్వర్యంలో ఘనంగా కిషన్ కాంగ్రెస్ 90వ ఆవిర్భావ దినోత్సవం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రైతులతో కలిసి నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ రైతు వంతల ఆనందరావు ను పూలమాల బొకేతో దుశ్శాలువ కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా అల్లూరు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాంగిగంగాధర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులు పండించిన అల్లం, పసుపు, పిప్పళ్ళు చింతపండు, ధాన్యం, కాఫీ,మిర్యాలు, వాణిజ్యతదితర పంటకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు.రైతు సమస్యల కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ముందు ఉండి పోరాటం చేస్తుం దన్నారు.ఈ సందర్భంగా రైతులకు కార్మికులకు కర్షకులకు ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రైతులు కాంగ్రెస్ పార్టీకి ఆదరించాలని అయన కోరారు. ఈ కార్య క్రమం లో డుంబ్రిగూడ మండల మాజీ ఎంపీపీ చట్టారి సాయిబాబా, ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ తెలగంజి సోమేశ్వరరావు,పిసిసి డెలిగేట్ మెంబర్ పాచిపెంట చిన్నస్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిల్లో రాజబాబు, భాను, సిహెచ్ రావు, గంపరాయి రైతు వంతల కామేశ్వరరావు, వంతల శిబో, కొర్ర సన్యాసి, వంతల బుజ్జన్న. వంతల సావిత్రి, వంతల లక్ష్మి, మజ్జి బొంజు బాబు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వీళ్ళని కాస్త కనిపెట్టండి

### సిఎం.కు సోషలిస్టు పార్టీ (ఇండియా) రాష్ట్రకార్యదర్శినాడిశెట్టి శాంతారావు




**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 :** రాష్ట్రంలోని ప్రజల సమస్యలు పేరుకు పోతుంటే నేటి కూటమి మంత్రులు ,ఎమ్మెల్యేలు అందుకు భిన్నంగా ఉన్నారని సోషలిస్ట పార్టీ (ఇండియా) ఆంధ్రప్రదేశ్ స్టేట్ సెక్రటరీ నాడిశెట్టి శాంతారావు శనివారం సాయంత్రం ముఖ్యమంత్రికి లేఖలో సూచించారు. ప్రభుత్వ పాలనను ప్రజలందరూ మెచ్చుకోవాలంటే అందుకు కూటమి అధికారంలో ఉన్న ఎమ్మెల్యేలు పనితీరు మీదే ఆధారపడి ఉంటుంది. వీరిలో చాలా మంది మంత్రులు, ఎమ్మెల్యేలు మరోమారు ఎమ్మెల్యే గా ఎన్నికల్లో గెలవాలన్న తపనకన్నా తరువాత గెలుస్తామో? లేదో దేవుడెరుగు !! కానీ అవకాశం వచ్చినప్పుడే కోట్లాది రూపాయలు విలువైన భూములమీద (ఫోకస్) గురిపెట్టి నగరాల్లో మొదలుకొని చిట్ట చివరి గ్రామాల భూములను దౌర్జన్యంగా ఆక్రమిస్తున్నారని ఆరోపిం చారు. వీరి వక్రమార్గాలు వలన కూటమి కి చెడ్డపేరు వస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే.. మంత్రులు,ఎమ్మెల్యేలు వారి వారి నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పట్ల స్పందించే హృదయం ఉండాలని శాంతారావు తెలిపారు. నిజానికి ప్రజలకు ఎంతసేవలు చేసిన గాని కూటమి ప్రభుత్వం పట్ల స్థిరమైన అభిప్రాయం ఉండదని నాడిశెట్టి తెల్చిచెప్పేసారు. కూటమి ప్రభుత్వం మరోమారు అధి కారంలో ఉండాలంటే ఆ నియోజకవర్గంలో ఎన్నికైన ఎమ్మెల్యేలు చంద్ర బాబు నాయుడు ఇచ్చిన ఆదేశాలను తప్ప నిసరిగా పాటించాలని సూచించారు.. పట్టణాల్లో ప్రజల సమస్యల్ని పరిష్కరించే విధంగా గ్రామస్థాయిలో నివసించే ప్రజల సమస్యల్ని తప్పనిసరిగా పరిష్కరించాలని శాంతారావు కోరారు. నియోజకవర్గంలో ఎన్నికైన మంత్రి, ఎమ్మెల్యే నెలకు ఒకసారైన పట్టణాల్లో మొదలు కొన్ని గ్రామాల్లోని పల్లెటూరిలో కూడా నెలకొకసారి పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించాలి. అలా నిర్వహించినప్పుడే ప్రజల సమస్యలు అర్థమౌతాయి. కూటమి ప్రభుత్వానికి ప్రజల నుండి వ్యతిరేకత రాకుండా ఉండాలంటే..తప్పనిసరిగా చేయవలసిన పని ఏమంటే.. ముందుగా ప్రజలు ఓట్లు ద్వారా అధికారాన్ని చేజిక్కిం చుకున్న ఎమ్మెల్యేలు ఫేమస్ కావాలన్న వాటిపై తహతహ లాడుతూ యూట్యూబ్ లలో, సోషల్ మీడియా లలో, వాట్సాప్ లలో అధికార గర్వం తో అసహ్య పదజాలంతో బూతుల పురాణంతొ మాట్లాడేవారే అధికంగా ఉన్నందున ఆడవారు చూస్తున్న, చెవు లారా వినలేక కూటమి ప్రభుత్వంపై తిట్ల దండక పురాణం దుమారం రేపితుందని, కనుక తక్షణమే ఇటువంటివి ఉత్పన్నం కాకుండా ఉండేందుకు మంత్రులు,ఎమ్మెల్యేలు పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా నారా చంద్ర బాబు నాయుడుని కోరారు. రాష్ట్రంలోని ఎంతోమంది ఉన్నత విద్యనభ్యసించి ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా ఉన్నారు. వారికి ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులలో నియామకాలు చేపట్టాలని, ఈ వేసవి ఎద్దడిలో త్రాగునీటి సమస్య అధికంగా ఉన్నందున నీటి సౌకర్యం కల్పించాలని, అందుకు వాటర్ ట్యాంక్ లు నిర్మించాలని, వ్యవసాయానికి ప్రభుత్వం పెద్దపీట వేయకపోతే రాబోవు రోజుల్లో తిండిగింజలు దొరక్కా అల్లడిపోయే ప్రమాద పరిస్థితులు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా మహిళలు వంటగ్యాస్ కొరకు అవస్థలు పడుతున్నారు. గత 20 సంవత్స రాల పైబడి నుండి ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు, ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగితో సమానంగా పనిచేస్తున్నారని వారికి పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వలేకపోయిన గాని, ప్రభుత్వ ఉద్యోగి బేసిక్ పే ప్రకారం చెల్లించి, ప్రస్తుత పరిస్థితుల్లో నిత్యావసర వస్తువులు అధికంగా పెరిగినందున ప్రభుత్వం వేతనాలను పెంచాలని, అదేవిధంగా వారికి హెచ్. ఆర్ పాలసీ తోపాటు ఉద్యోగ భద్రత కల్పించాలని లేఖలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ప్రభుత్వ శాఖల్లో, ప్రభుత్వ రంగ సంస్థల్లో అద్దె ప్రాతిపదికన జిల్లా అధికారులకు కారు పెట్టినందుకు వారికి పాత అద్దెలను కాక, నేడు పెట్రోల్, డీజిల్ అధికంగా పెరిగినందున వారికి ఇచ్చే నెల అద్దె చెల్లింపులో బాడుగ సొమ్మును పెంచాలని, వాటితోపాటు కారు డ్రైవర్ బాడుగను కూడా పెంచాలని కోరుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడుకి మెయిల్ ద్వారా లేఖను పంపుతూ విజ్ఞప్తి చేశారు.

# అయ్యప్ప ఆలయ ప్రారంభోత్సవ గోడ పత్రికను ఆవిష్కరించిన హోం మంత్రి అనిత



**ఎస్. రాయవరం ,ఏప్రిల్ 11 (మనసులో మాట) :** మండల కేంద్రమైన ఎస్ రాయవరంలో నూతనంగా నిర్మించిన శ్రీఅయ్యప్ప స్వామి ఆలయ ప్రారంభోత్సవ, విగ్రహ ప్రతిష్ఠామహోత్సవం కు సంబంధించిన గోడపత్రికను పాయకరావుపేట శాసనసభ్యురాలు, రాష్ట్ర హోం మరియు విపత్తులు నిర్వహణా శాఖామంత్రి వంగలపూడి అనిత శనివారం ఆవిష్కరించారు. ఈ నెల 26వ తేదీన అయ్యప్పస్వామి వారి విగ్రహ ప్రతిష్టా మహోత్సవం సందర్భ ంగా రూపొం దించిన గోడ పత్రికను హోం మంత్రి అనిత చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు హోం మంత్రి అనితకు ఆహ్వాన పత్రికను అందజేసి ప్రతిష్ఠా మహోత్సవ కార్య క్రమంలో పాల్గొనాలంటూ ఆహ్వానిం చారు. వైస్ ఎంపీపీ బోలిశెట్టిటి గోవింద రావు,మాజీ వైస్ ఎంపీపీ కొణతాల శ్రీనివాసరావు, సామాజిక కార్యకర్త సోమిరెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ జాతర మహోత్సవానికి కంకిపాటి వీరన్న పడాల్ సహకారం

**చింతపల్లి , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ తల్లి జాతర మహోత్సవాల నిర్వహణకు మాజీ సర్పంచ్ కంకిపాటి వీరన్న పడాల్ (బాబులు), తరుణ్ కుమార్ లు విరాళం అందించి సహకారం తెలిపారు. ఈ సందర్భంగా కంకిపాటి వీరన్న పడాల్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలిచే ముత్యాలమ్మ జాతరను ఘనంగా నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. జాతర విజయవంతం కావడానికి తన వంతు సహాయం అందిస్తున్నానని, భక్తులు అధిక



సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు పసుపులేటి వినాయకరావు, జెడ్పిటిసి సభ్యులు, ఉత్సవ కమిటీ కార్యదర్శి పోతురాజు బాలయ్య పడాల్, వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు

# మహాత్మా జ్యోతిరావు పూలేకి ఘనంగా నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్

**జియ్యమ్మవలస , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** పార్వతీపురం మన్యం జిల్లా, కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం గుమ్మ లక్ష్మీపురంలో శనివారం నాడు ప్రముఖ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ముఖ్య అతిథిగా పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దళితుల అభ్యున్నతి, అంటరానితనం నిర్మూలన, కులవ్యవస్థకు వ్యతిరేకంగా మహాత్మా జ్యోతిరావు పూలే జీవితాంతం పోరాడిన మహనీయుడని కొనియాడారు. సమాజంలో విద్య ప్రాముఖ్యతను తెలియజేస్తూ ప్రతి ఒక్కరికీ విద్య హక్కు అనే భావనను బలంగా చాటిచెప్పారని అన్నారు. మూఢనమ్మకాలు, అంధవి



శ్వాసాలతో నలిగిపోతున్న బడుగు, బలహీన వర్గాలకు పూలే కొత్త దారి చూపి మార్గనిర్దేశం చేశారని తెలిపారు. భారతదేశంలో సామాజిక సంస్కరణ ఉద్యమానికి బీజం వేసిన మహోన్నతుడిగా ఆయనను అభివర్ణించారు. స్త్రీలపై ఉన్న కట్టుబాట్లను చెరిపివేస్తూ మహిళల అభ్యున్నతికి విశేషంగా కృషి చేశారని చెప్పారు. కార్మికులు, రైతులు, మహిళల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని, మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం సమాజానికి ఆదర్శప్రాయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కురుపాం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కడ్రక కళావతి, అరకు పార్లమెంట్ సహాయ కార్యదర్శి తాడంగి రామారావు, తోటపల్లి దేవస్థానం డైరెక్టర్ ఆరిక జానకి, నాయకులు చిన్నా, రాజేష్, శివ, రామారావు, బుజ్జేశ్వరరావు, లోవరాజు, రాజేష్, మనోహర్, ఎంపిడిఓ, తహసీల్దార్, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పూలే ఆశయాలను భావితరాలకు తెలియజేయాలి : మంత్రి కొండపల్లి

**- మహోన్నత వ్యక్తి పూలే-కలెక్టర్ రాంసుందర్ రెడ్డి**
**- జిల్లాలో ఘనంగా జ్యోతీరావు పూలే 200 జయంతి ఉత్సవాలు**

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 :** జ్యోతీరావు పూలే విధానాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలుచేస్తున్నదని , అట్టడుగు అణగారిన వర్గాలకు పెద్దయెత్తున ప్రయోజనం చేకూరుతుందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కలెక్టరేట్ కూడలిలో పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జ్యోతీరావు పూలే ప్రభావం మన సమాజం మీద ఇంత తాజాగా ఉంది అంటే, ఆ మహానుభావుడు మన సమాజం మీద ఎంత సానుకూల ప్రభావాన్ని తీసుకొని వచ్చారో మనమంతా అర్ధం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి అన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన జ్యోతీరావు పూలే రెండువందల జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంఘంలో పాతుకుపోయిన సాంఘిక దురాచారాలను రూపుమాపేందుకు పూలే అవిలారాళమైన కృషిచేశారని గుర్తుచేశారు. మహిళలు, వితంతువులు, అణగారిన వర్గాల్లో హరించబడిన మానవ హక్కులు కొరకు పూలే పోరాటం చేశారని అన్నారు. 1883 సంవత్సరంలో సత్యశోధక్ అనే సంస్థను స్థాపించి సాంఘిక దురాచారాల పై పోరాటం చేశారన్నారు. చదువు లేకపోతే జ్ఞానం లేదు, జ్ఞానం లేకపోతే విలువలు లేవు విలువలు లేకపోతే ప్రగతి లేదు అనే ఆలోచన తో 1848 సంవత్సరం లో బాలికల విద్యకొరకు పాఠశాల



ప్రారంభించారని గుర్తుచేశారు. ఈ విధంగా బాలికలు, మహిళల అభ్యున్నతికి పాటు పడిన ఒక గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలేను గుర్తించడమే కాకుండా భావి తరాలకు కూడా తెలియజేయవలసిన అవసరముందని అన్నారు. పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ ప్రతి అంశంలోనూ ఉన్నతమైన ఆలోచనలతో సమాజానికి ఉన్నత ఆశయాలను అందించిన మహోన్నతమైన వ్యక్తి జ్యోతీరావు పూలే అని కొనియాడారు. జిల్లాలో వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడిఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ముద్దాడ మధు, ఓబిసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఎలిగాపు విజయ లక్ష్మి, గొలగాని రమేష్, బిటీ ప్రసాద్, జిల్లా వెనుకబడిన సంక్షేమ అధికారిణి జ్యోతి పాల్గొన్నారు.

## లఖనాపురం ఎస్.సి కాలనీలో ముమ్మరంగా కార్డెన్ సెర్చ్



**జియ్యమ్మవలస , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** గరుగుబిల్లి మండలం లఖనాపురం ఎస్.సి కాలనీ లో జిల్లా ఎస్.పి మాధవ రెడ్డి ఆదేశాలు మేరకు కార్డెన్ సెర్చ్ శనివారం ఉదయం ముమ్మరంగా జరిపినట్లు చినమేరంగి సి.ఐ, టి. తిరుపతి రావు తెలిపారు. సుమారు 20 లిక్కర్ మద్యమ్ బాటిల్స్ తో పాటు ,ఎటువంటి పేపర్స్ లేని కొన్ని బైక్ లు అనుమానస్పదంగా ఉండటంతో స్వాదీనం కొని. కేసు నమోదు చేసామని తెలిపారు.ఇది ఉదయం 5 గంటలనుండి 7 వరకూ సుమారు 150 ఇండ్ల లో సెర్చ్ ఆపరేషన్ జరిగిందన్నారు.. నాటు సారా తయారీ,అమ్మకాలు , మద్యం అక్రమ రవాణా పై దృష్టి సారించి సర్కిల్ పరిధిలో అప్రమత్తంగా ఉన్నామన్నారు. అక్రమ మద్యం పై ఎవరైనా పిర్యాదు చేసి సహకరించాలని, పిర్యాదు చేసిన వారి పేర్లు గొప్యంగా ఉంచబడుతుందని తెలిపారు. ఈ ఆపరేషన్ లో గరుగుబిల్లి,చినమేరంగి, ఎల్విన్ పేట సబ్ ఇన్సెక్టర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారని సి.ఐ.తిరుపతి రావు తెలిపారు.

## చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి : జిల్లా అధికారి డా. జగన్ మోహన్



**పార్వతీపురం , ఏప్రిల్ 11 (మనసులో మాట) :**శిశు, బాలల ఆరోగ్య కార్యక్రమాలను పక్కాగా నిర్వహించి వారి ఆరోగ్యవంతమైన ఎదుగుదల ధ్యేయంగా కృషి చేయాలని రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమ జిల్లా అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు పేర్కొన్నారు. జగన్నాథపురం 30 వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన సార్వత్రిక టీకా కార్యక్రమాన్ని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గడువు తేదీకి టీకా అర్హుల జాబితా పరిశీలించి ఏ టీకాలు వేస్తున్నారో తెలుసుకున్నారు. యువిన్ పోర్టల్ లో టీకా ఆన్లైన్ నమోదు పరిశీలించారు. అక్కడ గర్భిణీ మరియు పిల్లలతో మాట్లాడి ఆరోగ్య వివరాలు పరిశీలించారు. ఆర్.బి.ఎస్.కె స్క్రీనింగ్ పై వైద్య సిబ్బందిని ఆరా తీసి 4డి చిల్డ్రన్ ను గుర్తించారా తెలుసుకున్నారు. పిల్లల బరువు, శారీరక ఎత్తు రికార్డు తనిఖీ చేసి పోషకాహార లోపంతో గుర్తించిన చిన్నారి ఆరోగ్య పరిశీలన చేసి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఐరన్ ఫోలిక్ యాసిడ్ సిరప్ ను తప్పనిసరిగా వారానికి రెండు సార్లు పిల్లలకు వేయించాలన్నారు. వేసవికాలంలో పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. వైద్య, అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ పిల్లలకు మెరుగైన సేవలందిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎమ్ టి. ఆదిలక్ష్మి , అంగన్వాడీ టీచర్ జి. సుజాత, వైద్య అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.


## ఎస్సీ, ఎస్టీలకు వరం 'పీఎం సూర్యఘర్' పథకం : ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

**శృంగవరపుకోట , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** శృంగవరపుకోట నియోజకవర్గం లోని లక్కవరపుకోటలో 'ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన' పథకం ద్వారా ఉచిత సోలార్ రూఫ్ టాప్ ప్యానల్స్ ఏర్పాటు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ఎల్ కోటలో శనివారం ప్రారంభించారు. ఎస్సీ కాలనలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. పర్యావ రణహిత విద్యుత్ ఉత్పత్తితో పాటు నిరుపేదల విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం రూ. 75,021 కోట్ల భారీ రాయితీతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే జగజీవన్ జ్యోతి పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును అందిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఇప్పుడు పీఎం సూర్యఘర్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ అర్హులైన లబ్ధిదారుల ఇళ్లపై ఉచితంగా 2ిుె౧ఙ్ఞూ సోలార్ ప్యానెల్స్‌ను ఏర్పాటు చేస్తోందని ఆమె వివరించారు. శృంగవరపు కోట నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 4,892 మంది ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు ఉండగా, మొదటి విడతలో 2,322 గృహాలకు రూ.26.3 కోట్ల వ్యయంతో ఈ సోలార్ యూనిట్లను మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. మండలాల వారీగా




పరిశీలిస్తే ఎస్.కోటలో అత్యధికంగా 741 మందికి, వేపాడలో 428 మందికి, జామిలో 445 మందికి, కొత్తవలసలో 441 మందికి మరియు లక్కవరపుకోటలో 267 మందికి తొలి విడతలో ప్రయోజనం చేకూరుతుందని ఆమె పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా మొదటి విడతలో 15,018 మంది లబ్ధిదారులకు రూ. 170.48 కోట్ల వ్యయంతో 30.04 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ విద్యుత్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువస్తున్నామని, ఈ అవకాశాన్ని అర్హులందరూ వినియోగించుకోవాలని లలితకుమారి కోరారు. నియోజకవర్గంలో ఉన్న అర్హులైన ప్రతి దళిత గిరిజన కుటుంబానికి ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యువజన పథకం ద్వారా సోలార్ రూఫ్ టాప్ ప్యానెల్స్ తప్పకుండా అందించడంజరుగుతుందని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కరెడ్ల ఈశ్వరరావు, ఎస్ కోట మండల పార్టీ అధ్యక్షుడు డోకుల అచ్చం నాయుడు, ఎస్ కోట ౖ౫ూజూ చైర్మన్ గొర్రుపోటు సింహాచలం నాయుడు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ మల్ల రామ కృష్ణ,ొూవీజ డైరెక్టర్ పుట్టా శ్రీనివాసరావు, పార్లమెంట్ అధికార ప్రతినిధి ఇందుకూరు శ్రీనురాజు, ఎల్ కోట తెలుగు యువత అధ్యక్షుడు శ్రీనాథ్ రాజేష్, ఖాసాపేట మాజీ సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు, జనసేన ఎల్ కోట మండల అధ్యక్షుడు ఫిరోజ్, ప్రభుత్వ అధికారులు ూజు విజయనగరం వీ లక్ష్మణరావు, జుజు + సురేష్ బాబు, ఙఎ జుజు ఎస్ కోట దీ వెంకటరావు, ఎల్ కోట ొూజు ౖా రామారావు సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా నూకాంబిక అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ



**కోటవురట్ల , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** కోటవురట్ల మండలం పాముల వాకలో కొత్తగా నిర్మించిన నూకాంబిక అమ్మవారి ఆలయ ప్రారంభోత్సవంతో పాటు విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్ర మాన్ని శనివారం వైభవంగా నిర్వహిం చారు. విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, హోమం తదితర కార్యక్రమాలను జరిపి ంచారు. భక్తులు పలువురు అమ్మవారిని దర్శించుకుని విశేష పూజలు నిర్వహిం చారు. మూడు రోజుల నుంచి జరుగు తున్న విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు శనివారంతో ముగిసాయని ఆలయ కమిటీ సభ్యుడు,పీఏసీఎస్ చైర్మన్ వేచలపు జనార్ధన్ తెలిపారు. గ్రామస్తులు దాతల సహకారంతో ఆలయాన్ని నిర్మించడం జరిగిందన్నారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవం లో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ముఖ్యంగా మహిళల కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ పెద్దలు భాస్కరరావు, పాల్గొన్నారు.

## క్యాంపస్ ఇంటర్వ్యూలో 27 మంది ఏఎంఏఎల్ కళాశాల విద్యార్థుల ఎంపిక



**అనకాపల్లి టౌన్ , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** అనకాపల్లి వర్తక సంఘ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న స్థానిక ఏఎంఏఎల్ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం దివీస్ లేబరేటరీస్ వారు జరిపిన ఇంటర్వ్యూలో 27 మంది ఎంఎస్సి కెమిస్ట్రీ విద్యార్థులు ఎంపిక అయ్యారని, 2.64 లక్షల వార్షిక ఆదాయం తీసుకుంటారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.జయ బాబు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిపిన అభినందన కార్యక్రమానికి కళాశాల గవర్నింగ్ బాడీ ప్రెసిడెంట్ శ్రీధరాల కృష్ణ పేర్రాజు హాజరై విద్యార్థులను అభినందించటమే కాక సంతోషాన్ని వ్యక్తం చేసి, విద్యార్థులకు నియామక పత్రాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పెంటకోట వెంకట రామారావు, వర్తక సంఘ ప్రముఖులు కొణతాల లక్ష్మీనారాయణ రావు, తమ్మన రఘుబాబు, కోరుకొండ వెంకట శరత్ కుమార్, దాడి శ్రీనివాసరావులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి. నిరంజన్ కుమార్, సూపరింటెండెంట్ పి. అనురాధ, ఎమ్మెస్సీ కెమిస్ట్రీ హెడ్ ఏ. సూరిబాబు, టీచింగ్ , నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## విద్యా హక్కుల ఉద్యమ నేత జ్యోతిరావు పూలే : బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి సోము రాంబాబు

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 :** సమాజంలో విద్యా హక్కులు అందరికీ అందాలనే లక్ష్యంతో పూలే విద్యోద్యమాన్ని ప్రారంభించి, మహిళా విద్యకు శ్రీకారం చుట్టి ఈ దేశానికి తొలి మహిళా ఉపాధ్యాయురాలిని అందించిన దూరదృష్టి గల సామాజిక సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు జోన్-5 ఇంచార్జి సోము రాంబాబు అన్నారు. శనివారం కంటోన్మెంట్ లోని పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి కార్యక్రమంలో ముందుగా అతిథులు మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తదుపరి మాట్లాడుతూ, అణగారిన వర్గాలు, వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి మహాత్మా జ్యోతిరావు పూలే జీవితాంతం పోరాడి ఎన్నో త్యాగాలకు పూనుకున్న మహనీయుడని పేర్కొన్నారు. సామాజిక అన్యాయాలు, అజ్ఞానం, అసమానతల నిర్మూలన కోసం ఆయన చేసిన కృషి నేటికీ ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు. అలాగే సామాజిక అసమానతలను ఎదుర్కొనేందుకు విద్యే ప్రధాన




ఆయుధమని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేర్కొన్న విషయాన్ని గుర్తు చేస్తూ, "నా గురువు మహాత్మా జ్యోతిరావు పూలే" అని ఆయన పేర్కొన్న సందర్భాన్ని ప్రస్తావించారు. సమానత్వం, స్వాభిమాన భావన, విద్య ద్వారా సాధికారత అనే పూలే ఆలోచనలు నేటి సమాజ నిర్మాణానికి మార్గదర్శకంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమం జిల్లా అధ్యక్షుడు బొచ్చ బుద్ధుడు (మాస్టర్) అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కొమ్ము సొమ్ములు, దేబారికి రామప్పడు, బొగత అప్పలనాయుడు, జి. అప్పలస్వామి అతిథులుగా పాల్గొన్నారు. అలాగే జిల్లా ఉపాధ్యక్షులు కారు గౌరీ, జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి చైతన్య కుమార్, ఎరుకొండ వెంకటరావు, ఎమ్. రాము, దేముడు, శ్రీను మరియు వివిధ నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా, జయప్రదంగా కొనసాగింది.

## అనుమతులు లేకుండా ఇరిగేషన్ కాలువ పై కల్వర్ట్ నిర్మాణం



**ఎస్. రాయవరం , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** ఎస్. రాయవరం మండలం పెద్దగుమ్మలూరు గ్రామంలో ఎటువంటి అధికారిక అనుమతులు లేకుండా సాగునీటి కాలువ పై కల్వర్ట్ నిర్మాణం పనులను అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు అడ్డుకున్నారు. పెద్దగుమ్మలూరు జాతీయ రహదారి సమీపంలో గెడ్డలు నుండి వచ్చే వర్షపు నీరు ఎర్ర చెరువులో చేరేందుకు రేవు పోలవరం – నర్సీపట్నం రోడ్డు లో కాలువ పై కల్వర్టు నిర్మించారు. ఇటీవల ఇక్కడ సమీపంలో ఇంటినిర్మాణం చేపట్టి న గృహయజమాని కాలువపై కల్వర్ట్ నిర్మించి ఇంటికి రహదారిని ఏర్పాటు చేసుకున్నారు .దీనిపై స్థానికులు ఫిర్యాదు చేయటం తో కల్వర్ట్ నిర్మాణంను అధికారులు నిలుపుచేసారు. ఎటువంటి అనుమతులు లేకుండా కాలువ పై నిర్మాణంను తొలగించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు

## దృష్టి లోపం గల విద్యార్థులకు ప్రభుత్వ నివాస పాఠశాలలో ప్రవేశాలు ప్రారంభం : ప్రధానోపాధ్యాయులు ఎం. మహేశ్వర్ రెడ్డి

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 :** పూల్‌బాగ్‌లోని ప్రభుత్వ దృష్టి లోపం గల విద్యార్థుల నివాస పాఠశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి నూతన ప్రవేశాలు ప్రారంభమైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 6వ తరగతి నుండి 8వ తరగతి వరకు ప్రవేశాలు కల్పిస్తున్నామని చెప్పారు. మొత్తం 35 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కనీసం 40 శాతం దృష్టి లోపం ఉన్న విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. అలాగే సాధారణ పాఠశాలల్లో చదువుతున్న, 40 శాతం దృష్టి లోపం ఉన్న విద్యార్థులు కూడా సంబంధిత తరగతుల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. విద్యార్థులకు ఉచిత వసతి, ఆహారం, పాఠ్యపుస్తకాలు, యూనిఫార్ములు మరియు ఐఎఫ్‌పి స్మార్ట్ క్లాసులు వంటి సదుపాయాలు అందిస్తున్నామని చెప్పారు. అభ్యర్థులు తక్షణమే దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8317548039, 7989592141, 9676702530 నంబర్లను సంప్రదించాలని ప్రధానోపాధ్యాయులు సూచించారు. జిల్లా ప్రజలకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## మహాత్మ జ్యోతి బాపూలే కి జెడ్పీ ఛైర్పర్సన్ ఘన నివాళి



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 :** సమాజంలో కుల వివక్ష దురాచారాన్ని రూపుమాపిన గొప్ప సంఘ సంస్కర్త మహనీయులు మహాత్మా జ్యోతి బాపులే కాగా, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ మహిళల అభ్యున్నతి కోసం వారిలో అక్షరాస్యతకై ఉద్యమించిన మహనీయురాలు అమ్మ సావిత్రి బాయి బాపులే అని ఉమ్మడి జిల్లా పరిషత్ ఛైర్పర్సన్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, భీమిలి ఇంచార్జ్ మజ్జి శ్రీనువాసరావు (చిన్న శ్రీను) కొనియాడారు. మహాత్మా జ్యోతి రావు బాపూలే జయంతి సందర్భంగా శనివారం కలెక్టరేట్ వద్ద గల మహనీయులు జ్యోతి రావు బాపులే, సావిత్రి బాయి బాపులే విగ్రహాలకి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఇరువురు నేటి ఆధునిక సమాజానికి ఆదర్శ ప్రాయులు అని శ్లాఘించారు. ప్రజా క్షేత్రంలో ఉన్న వారు, వారి ఆశయ సాధన దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు..

## విజయనగరం పార్లమెంటు పరిధిలో మహానాడు కార్యక్రమానికి స్థల పరిశీలన

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 :** స్వర్గీయ నందమూరి తారక రామారావు జన్మదినం పురస్కరించుకొని ప్రతి ఏటా మే 27,28,29 తేదీలలో నిర్వహించే తెలుగు దేశం పార్టీ మహానాడు కార్యక్రమం ఈ సంవత్సరం ఉత్తరాంధ్రలో జరిపే నిమిత్తం విజయనగరం పార్లమెంట్ పరిధిలో నెల్లిమర్ల నియోజకవర్గం,ఎచ్చెర్ల నియోజకవర్గం ప్రాంతాలలో స్థల పరిశీలనకు టీడీపీ నాయకత్వ బృందం వచ్చింది. రాష్ట్ర టిడిపి పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాస్ , ఏపీ స్టేట్ మార్కెట్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, విజయనగరం



శ్రీకాకుళం పార్లమెంటరీ సమన్వయకర్త శ్రీనివాసన్ రెడ్డి సీఎం కార్యక్రమాల సమన్వ యకర్త మంతెన సత్యనారాయణ రాజులను నాతవలస టోల్గేట్ వద్ద ఏపీ స్టేట్ మార్క్ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ కర్రోతు బంగార్రాజు తో కలిసి ఘన స్వాగతం పలికి దుస్సాల్వాలతో విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు సత్కరిం చారు. అనంతరం మహానాడు స్థల పరిశీలనకై నెల్లిమర్ల నియోజకవర్గం నాతవలస టోల్గేట్ పరిసర ప్రాంతాలలో హైవేకి ఆనుకొని ఉన్న స్థలాలను, ఎచ్చెర్ల నియోజకవర్గం పైడి భీమవరం హైవే కి ఆను కొని ఉన్న పరిసర ప్రాంతాలలో మహానాడు కార్యక్రమం చేయటానికి, భారీ బహిరంగసభ తో పాటు ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఉండే ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ కలిశెట్టి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం జరుపుకునే మహానాడు పండుగను ప్రథమంగా ఉత్తరాంధ్రలో ముఖ్యంగా విజయనగరం పార్లమెంటు పరిధిలో జరపటానికి సీఎం , మంత్రి లోకేష్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌తో పాటు టిడిపి నాయకత్వాన్ని ఉత్తరాంధ్రకి పంపించి స్థల పరిశీలన చేయటం చాలా సంతోషాన్ని ఇచ్చిందని తెలియజేశారు.

## మామిడి పంటపై అవగాహన సదస్సు



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 :** మామిడి పంట రైతులు అందరూ పంటపై తగిన అవగాహన కల్పించుకోవాలని దీక్ష మహిళ వెల్ఫేర్ సొసైటీ సీఈఓ ఎల్ శాంతి అన్నారు. శనివారం బాడంగి మండలంలో గల స్థానిక ఎత్తికాన సమీపంలో దీక్ష మహిళ వెల్ఫేర్ సొసైటీ కార్యాలయంలో శనివారం మామిడి రైతులకు అవగాహన సదస్సును రైతుల జట్టు ఎఫఈఓ మరియు మిరాకిల్ మాంగో క్లస్టర్ సంయుక్తంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రతినిధి కోటేశ్వరరావు మరియు పవనలు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో కోటేశ్వరి మాట్లాడుతూ మిరాకిల్ మ్యాంగో క్లస్టర్ జిల్లాలో పళ్ళు తో సంయుక్తంగా మామిడి రైతులకు తగిన శిక్షణ ఇచ్చి పంట కాలంలో వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. మిరాకిల్ మాంగో మామిడి క్లస్టర్ జిల్లాల గల పలువురు తీసుకొని వారితో ఎంఓయూ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. మామిడి రైతులకు వారు పండించినటువంటి మామిడి పంటను తీసుకొని వారికి ఎటువంటి నష్టం లేకుండా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుల జట్టు ఎఫ్ యు చైర్మన్ ఎల్ సత్యం మరియు డైరెక్టర్ ఈశ్వర మామిడి రైతులు అక్షయ మరియు రైతు ప్రగతి ఎఫఈఓ లు పాల్గొన్నారు. రైతులు వారి పంటలను కాపాడుకోవడానికి కోసం మామిడి కాయల కొరకు వాటికి ఇటువంటి హానికరమైన జరక్కుండా ఉండడానికి మామిడి కాయలకు కవర్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముగడ మాజీ సర్పంచ్ సిహెచ్ శివ నాయుడు దీక్ష సిబ్బంది రైతులు శ్రీరామ్ మూర్తి రైతు ప్రగతి అక్షయ సీఈఓ లు మోహన్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై ఉపాధి కూలీలకు అవగాహన

### కూలీలకు అవగాహన కలిగిస్తున్న పోలీసులు



**బుచ్చియ్యపేట , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** ఉపాధి హామీ కూలీలలకు శనివారం బుచ్చియ్యపేట పోలీసులు వివిద అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎసై శ్రీనివాసరావు ఆద్వర్యంలో స్టానిక పోలీసులు గ్రామ శివారులో ఉపాధి పనులు నిర్వహిస్తున్న కూలీలు వద్దకు వెళ్ళి కొత్త చట్టాలు, రోడ్డు ప్రమాదాలు, పాక్సో చట్టాలు, మైనర్ డ్రైవింగ్, సైబర్ నేరాలు గురించి వివరించారు. అలాగే ఇటీవలి కాలంలో పగలు, రాత్రి సమయాల్లో ఇళ్లలో జరుగుతున్న దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ద్విచక్ర వాహనాల దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో, వాహనాలకు తప్పనిసరిగా లాక్ చేసి, సురక్షితమైన ప్రదేశాలలో పార్క్ చేయాలని కూలీలకు అవగాహన కల్పించారు.

# సామాజిక విప్లవ కారుడు జ్యోతిబాపూలే : దాడి రత్నాకర్



**అనకాపల్లి రూరల్ , ఏప్రిల్ 11 (మనసు లో మాట) :** మహాత్మ జ్యోతిబా పూలే ప్రపంచంలో పేరుందిన సామాజిక విప్లవ కారుడు అని దాడి రత్నాకర్ పేర్కొన్నారు. అనకాపల్లి పట్టణంలో గవరపాలెం గురుకుల పాఠశాలలో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహా విష్కరణ దాడి రత్నాకర్ శనివారం ప్రారంభించారు .సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం, అబ్దుల్ కలాం సేవా సంఘం వ్యవ స్థాపక చైర్మన్ ఆళ్ళ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో అలాగే ఆళ్ళ వెంకట రఘురాజా సారథ్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 199, వ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా దాడి రత్నాకర్ పాల్గొని ముందుగా జ్యోతిబాపూలే విగ్రహాన్ని ఆవిష్కరించారు. విగ్రహానికి పూలమాల వేసి ఘనంగానివాళు లర్పించాను. దాడి రత్నాకర్ మాట్లాడుతూ సామాజిక విప్లవకారుడు ఈయన భారతదేశంలో కుల నిర్మూలన మరియు సామాజిక సమానత్వం కోసం పోరాడిన తొలితరం నాయకులలో ఒకరు. సమాజంలో అణగారిన వర్గాల కోసం ఆయన చేసిన కృషికి గానూ 1888లో ఆయనకు 'మహాత్మా' అనే బిరుదు లభించింది.స్త్రీ విద్యకు ఆద్యుడు: మహిళలకు విద్య అందితేనే సామాజిక మార్పు సాధ్యమని నమ్మారు. అందుకే 1848లో పుణేలో తన భార్య సావిత్రీబాయి పూలేతో కలిసి బాలికల కోసం దేశంలోనే మొదటి పాఠశాలనుప్రారంభించారు. సత్యశోధక సమాజ్ స్థాపన 1873లో 'సత్యశోధక సమాజ్' (సత్య అన్వేషకుల మండలి)ను స్థాపించారు. మూఢనమ్మకాలు, అంటరానితనం మరియు సామాజిక వివక్ష లేని సమాజాన్ని నిర్మించడమే దీని ప్రధాన లక్ష్యం. అణగారిన వర్గాల గొంతుక: రైతులకు, కూలీలకు జరుగుతున్నఅన్యాయాలపై ఆయన గళం ఎత్తారు. ఆయన రాసిన 'గులాంగిరి' వంటి పుస్తకాలు సమాజంలో ఉన్న బానిసత్వాన్ని మరియు అట్టడుగు వర్గాల దుస్థితిని ఎండగట్టాయి. ఆదర్శవంతమైన వ్యక్తిత్వం పూలే మాటల్లోనే కాకుండా చేతల్లో కూడా తన వ్యక్తిత్వాన్నిచాటుకున్నారు. అంటరానితనం పాటిస్తున్న రోజుల్లోనే తన సొంత ఇంట్లోని నీటి ట్యాంకును దళితులకువాడుకోవడానికి అనుమతించి గొప్ప మానవత్వాన్నిచాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు జి.ఉష, సిఐ జక్కుల నాగేశ్వరరావు, అబ్దుల్ కలాం సేవా సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ చింతా లక్ష్మణరావు, అబ్దుల్ కలాం సేవా సంఘం కార్యవర్గ సభ్యులు దేనూరి రవికుమార్, ఎస్ కే భాష, పసగాడా నాగేంద్ర, స్థానికులు కర్రి అప్పాజీ, కోరిబిల్లి ఆరుద్ర, స్థానిక విద్యా కమిటీ వైస్ చైర్మన్ కర్రి గంగాధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వడగాల్పుల హెచ్చరిక



**బుచ్చియ్యపేట , ఏప్రిల్ 11 (మనసు లో మాట) :** మండలంలో ఎండ తీవ్రత తో పాటు తీవ్రవడగాల్పులు వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించిన నేపద్యంలో మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ శ్రీలక్ష్మి సూచించారు.శని వా రం ఆమె ఈ మేరకు ఒక ప్రకటన విడు దల చేశారు. వీలైనంత వరకు ఉదయం 11 నుంచి సాయంత్రం 4 వరకు ఎండలో బయటకు వెళ్ళటం తగ్గించమని ఆమె ప్రజలను కోరారు. తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్ళాల్సి వస్తే తలకి టోపి పెట్టుకోవాలని, లేదా రుమాలు కట్టుకోవాలని. గొడుగులను తప్పకుండా ఉపయోగించాలని సూచించారు.ఎక్కువగా మంచి నీరు, మజ్జిగ, గ్లూకోజు, నిమ్మ రసము, కొబ్బరినీరు, ORS త్రాగాలని, వడ గాల్పుల పట్ల అప్రమత్తంగా ఉండి తగు జాగ్రతలు తీసుకోవాలని తహశీల్దార్ శ్రీలక్ష్మి మండల ప్రజలకు సూచించారు.

## కుట్టు శిక్షణ సర్టిఫికెట్లు పంపిణీ కార్యక్రమం



**పార్వతీపురం మన్యం జిల్లా, కురపాం మండలం , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** కురపాం మండలం కొండలే విడి గ్రామం విశ్వవాణి చర్చిలో, విశ్వాసి సంగతి ఆధ్వర్యంలో గ్రామ మాజీ సర్పంచ్ ఎన్ కవిత రెవరెండ్ బి దుర్గారావు గుమ్మ లక్ష్మీపురం ఏరియా ఫీల్డ్ కోఆర్డినేటర్ విశ్వవాణి కుట్టు శిక్షణ సర్టిఫికెట్లు కొండలేవిడి 16 సూర్య నగరం 20 మొత్తం 36 సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. విశ్వాసి సంగతిమెడికల్ కోఆర్డినేటర్ పి తిరుపతిరావు మాట్లాడుతూ తిరుపతిరావు మాట్లాడుతూ, ఈ కుట్టు శిక్షణ నేర్చుకున్న మీరు అంతా గ్రామంలో బట్టలు కుట్టి,స్వయం ఉపాధి పొందాలని తెలిపారు. ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వాస సంగతి మెడికల్ కోఆర్డినేటర్ కొండలేవిడి కుట్టు టీచర్ ఎన్ కవిత సూర్య నగరం కుట్టు టీచర్ యం రాణి స్థానిక సంఘ కాపరి జగ్గారావు డాక్టర్ లచ్చన్న ఎస్సీ ఎస్టీ నాయకులు మారిశెట్టి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## జంక్ ఫుడ్ తో ఆరోగ్యకరమైన సమస్యలు సంభవిస్తాయి : సిడిపిఓ ఇందిరా దేవి



**మునగపాక , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** జంక్ ఫుడ్ తో ఆరోగ్యకరమైన సమస్యలు తలెత్తి ఇబ్బందులు పడే పరిస్థితులు ఏర్పడతాయని సిడిపిఓ ఇంద్ర దేవి అవగాహన కల్పించారు. మునగపాక అంగన్వాడి కేంద్ర ఎనిమిది నీ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ రకాల వంటకాలు వేరుశనగలు, మొక్కజొన్నలు, వివిధ రకాల పండ్లు, అరటి, జామ, వాటర్ మిలన్, బొప్పాయి వివిధ రకాల పండ్లు మరియు ఆకుకూరలతో కలిగిన ఆహార పదార్థాలను పిల్లలకు పెట్టాలని ఆమె సూచించారు. అదేవిధంగా మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లల్లో ఆట ఆధారిత విద్యను అందించాలని స్థానికంగా దొరికే వస్తువులతో ఆట బొమ్మలు తయారు చేస్తూ మట్టి బొమ్మను తయారు చేస్తూ పిల్లలకు విద్యను అందించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమం ఏప్రిల్ 23 వరకు మండలంలోని బట్టి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కన్నూరు అన్నపూర్ణ, అంగన్వాడీ కార్యకర్త పి హేమ పలువురు పాల్గొన్నారు

# మన్యంలో మౌలిక వసతుల కల్పనకే పెద్దపీట

- గిరిజన పల్లెల అభివృద్ధికి అహర్నిశలు కృషి
- ప్రజల చెంతకే వెళ్లి సమస్యలు తెలుసుకున్న డాక్టర్ వంపూరు గంగులయ్య
- అక్కడికక్కడే అధికారులతో ఫోన్‌లో చర్చ.. తక్షణ పరిష్కారానికి ఆదేశం
- మన్యంలో మౌలిక వసతుల కల్పనకే పెద్దపీట


- గిరిజన పల్లెల అభివృద్ధికి అహర్నిశలు కృషి
- ప్రజల చెంతకే వెళ్లి సమస్యలు తెలుసుకున్న డాక్టర్ వంపూరు గంగులయ్య
- అక్కడికక్కడే అధికారులతో ఫోన్‌లో చర్చ.. తక్షణ పరిష్కారానికి ఆదేశం




**చింతపల్లి , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** ఏజెన్సీ ప్రాంతంలోని గ్రామీణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, మౌలిక సదుపాయాల కల్పనకు తమ వంతు



కృషి చేస్తామని జనసేన పార్టీ అరకు పార్లమెంట్, పాడేరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి, రాష్ట్ర జానపద కళలు మరియు సృజనాత్మక అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపూరు గంగులయ్య స్పష్టం చేశారు. జనసేన పార్టీ పెద బరడ పంచాయతీ అధ్యక్షుడు కూడ రామకృష్ణ ప్రత్యేక ఆహ్వానం మేరకు.. శనివారం ఆయన లోతుగడ్డ జంక్షన్ పరిధిలోని పలు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పంచాయతీకి విచ్చేసిన డాక్టర్ గంగులయ్యకు కూడ రామకృష్ణ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన సిరిపురం, చింతల వీధి, భీమన్న వీధి, కొమ్మంగి, రౌరిం తాడ గ్రామాలలో పర్యటించి ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామస్తులు తమ గ్రామాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ప్రధానంగా పక్కా రహదారులు నిర్మించాలని, కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని విన్నవించుకుంటూ ఆయనకు అర్జీలు అందజేశారు. ప్రజల సమస్యలపై స్పందించిన గంగులయ్య.. అక్కడికక్కడే సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా దశాబ్దాలుగా వేధిస్తున్న రోడ్ల సమస్యపై ఉన్నతాధికారులతో చర్చించి, క్షేత్రస్థాయిలో పరిస్థితిని తక్షణమే పరిశీలించేలా అధికారుల నుంచి హామీ ఇప్పించారు. రహదారుల నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని గ్రామస్తులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, కార్యకర్తలతో పాటు పెదబరడ పంచాయతీ అధ్యక్షుడు కూడ రామకృష్ణ, పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్, జీమాడుగుల మండల అధ్యక్షుడు మసాడి భీమన్న, చింతపల్లి మండల ప్రధాన కార్యదర్శి చిన్నిరాజుబాబు, రింతాడ పంచాయతీ అధ్యక్షుడు కొయ్యం ఇమ్మానుయేలు, పీసా కార్యదర్శి లక్ష్మణరావు, ఇతర నాయకులు జయరాజ్, రామరాజు, సతీష్, గబులంగి గణేష్ తదితరులు పాల్గొన్నారు.ప్రాంతంలోని గ్రామీణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, మౌలిక సదుపాయాల కల్పనకు తమ వంతు కృషి చేస్తామని జనసేన పార్టీ అరకు పార్లమెంట్, పాడేరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి, రాష్ట్ర జానపద కళలు మరియు సృజనాత్మక అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపూరు గంగులయ్య స్పష్టం చేశారు. జనసేన పార్టీ పెదబరడ పంచాయతీ అధ్యక్షుడు కూడ రామకృష్ణ ప్రత్యేక ఆహ్వానం మేరకు.. శనివారం ఆయన లోతుగడ్డ జంక్షన్ పరిధిలోని పలు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పంచాయతీకి విచ్చేసిన డాక్టర్ గంగులయ్యకు కూడ రామకృష్ణ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన సిరిపురం, చింతల వీధి, భీమన్న వీధి, కొమ్మంగి, రౌరింతాడ గ్రామాలలో పర్యటించి ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామస్తులు తమ గ్రామాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ప్రధానంగా పక్కా రహదారులు నిర్మించాలని, కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని విన్నవించుకుంటూ ఆయనకు అర్జీలు అందజేశారు. ప్రజల సమస్యలపై స్పందించిన గంగులయ్య.. అక్కడికక్కడే సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా దశాబ్దాలుగా వేధిస్తున్న రోడ్ల సమస్యపై ఉన్నతాధికారులతో చర్చించి, క్షేత్రస్థాయిలో పరిస్థితిని తక్షణమే పరిశీలించేలా అధికారుల నుంచి హామీ ఇప్పించారు. రహదారుల నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని గ్రామస్తులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, కార్యకర్తలతో పాటు పెదబరడ పంచాయతీ అధ్యక్షుడు కూడ రామకృష్ణ, పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్, జీమాడుగుల మండల అధ్యక్షుడు మసాడి భీమన్న, చింతపల్లి మండల ప్రధాన కార్యదర్శి చిన్నిరాజుబాబు, రింతాడ పంచాయతీ అధ్యక్షుడు కొయ్యం ఇమ్మానుయేలు, పీసా కార్యదర్శి లక్ష్మణరావు, ఇతర నాయకులు జయరాజ్, రామరాజు, సతీష్, గబులంగి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## గరుడాద్రి వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్న ప్రసాద వితరణ వేసవి కాల ఆధ్యాత్మిక శిక్షణా తరగతులు



**గాజువాక , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** జీవీఎంసీ పరిధి 65వ వార్డు భానోజీ తోట వాంబే కోలనీ గరుడాద్రి కొండపై వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈరోజు ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో అంగరంగ వైభవంగా ప్రతి వారం నిర్వహించే అన్న ప్రసాద వితరణ వేసవికాలం ఆధ్యాత్మిక శిక్షణ తరగతులను పరిశీలించడానికి బిజెపి స్టేట్ కో కన్వీనర్ హిందూ ధర్మ రక్షణ సెల్ విజయ శంకర్ ఫణీంద్ర విచ్చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి శిక్షణ తరగతులు విద్యార్థులు ఆధ్యాత్మిక ప్రవచనాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ శిక్షణ తరగతులు 45రోజులు పాటు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12గంటల వరకు నేర్పడం జరుగుతుందని తెలిపారు. స్వామివారిని ఏడు వారాలు నిష్టతోతో పూజ చేసి ఏడు ప్రదర్శనలు స్వామి వారి ఆలయం చుట్టూ తిరిగి ప్రదర్శలు చేసి స్వామివారిని కోరిన కోర్కెలు తీర్చుతారని భక్తులకు ప్రగాఢ నమ్మకం. ప్రతి శనివారం లాభాల దుర్గాప్రసాద్ భవాని బృందముచే అన్నమాచార్య కీర్తనలు జరిగినది. ఈ కార్యక్రమంలో ఏ.రాజేశ్వరి మహిళా మండలి జిల్లా అధ్యక్షురాలు ,విజయ నాయక్ ,పెంటకోట రాజు, మిట్టనీ లక్ష్మి,పూడి శాంతి, తిప్పల స్వాతి, పప్పల ఆదిలక్ష్మి, ఉషరాణి, నాగమణి, స్వాతి,పద్మ, చిట్టెమ్మ, హిమజ ,సావిత్రమ్మ, జీవన్ జ్యోతి మరియు ఆలయ సేవకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సమసమాజ స్థాపన స్ఫూర్తి ప్రదాత మహాత్మ పూలే..కొనియాడిన పప్పు రాజారావు

**గాజువాక , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** సామాజిక సంస్కరణల నాందికర్త, బడుగు జనోద్ధారకుడు మహాత్మా జ్యోతి రావు పూలే 199వ జయంతి సందర్భంగా కూర్మన పాలెం స్టీల్ ప్లాంట్ ఆర్చ్ దగ్గర పూలే విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు.

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పరిశీలకులు, రాష్ట్ర వీవర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పప్పు రాజా రావు మహాత్మా జ్యోతిరావు పూలే సేవలను కొనియాడారు. మహిళా విద్య, సామాజిక సమానత్వం కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త, మహాత్మా జ్యోతిరావు పూలే అని





జయంతి సందర్భంగా, ఆయన ఆశయాలను స్మరించుకుంటూ, కులరహిత, విద్యావంతమైన సమాజ స్థాపనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అణగారిన వర్గాల అభ్యున్నతికి, స్త్రీ విద్యకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పప్పు రాజారావు అన్నారు. ఈ కార్యక్రమములో పూలే- అంబేద్కర్ విజ్ఞాన ఫౌండేషన్ ఆద్యులు స్టీల్ ప్లాంట్ యూనియన్ నాయకులు కేబీఆర్ అంబేద్కర్, స్టీల్ డీజీమ్ రిటైర్డ్ బత్తుల శ్రీనివాస్, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం మాజీ ప్రెసిడెంట్ బాల జగజ్జీవన్, ఫౌండేషన్ కార్యదర్శి గుంజా చింతయ్య, కార్మిక నాయకులు దాసరి సురేష్, బీర బాలయోగి, గెద్దాడ రాం బాబు, స్టీల్ ప్లాంట్ ఓబీసీ నాయకులు కొలిపాక అప్పారావు, వానపల్లి జగ్గారావు, నామాల శ్రీకాంత్,శివ, నాలి కార్తీక్ ,నక్కా రామ్మూర్తి, స్టీల్ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలేకు నివాళులు అర్పించారు.

## పాడేరు మేజర్ పంచాయతీ పారిశుద్ధ కార్మికుల సమస్యలు పరిష్కరించండి : సీఐటీయూ



**పాడేరు టౌన్ , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు మేజర్ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు తక్షణం పరిష్కారం చేయాలని సిఐటియు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎల్ సుందర్ రావు కార్మికులు పని ప్రదేశంలో కలిసి వారిని సమస్యలు అడిగి తెలుసుకున్నారు గత కొంతకాలంగా సమస్యలు పరిష్కరించాలని ఉన్నత అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని అన్నారు. జిల్లా కేంద్రం రోజురోజుకు ప్రజలు పెరుగుతున్నారని పారిశుద్ధ కార్మికులు మాత్రం తక్కువగా ఉన్నారని పని ఒత్తిడి తీవ్రంగా ఉందని అన్నారు అదేవిధంగా పారిశుద్ధ కార్మికులకు సేఫ్టీ మెటీరియల్స్ సప్లై చేయడం లేదని అన్నారు. చట్ట ప్రకారం పిఎఫ్ ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అతి తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారని దీంతో రోజురోజుకు పెరుగుతున్న ధరలు జీతం సరిపోలేదు అని అందుకు అప్పులు చేసి జీవనో సాగించాల్సి వస్తుందని కార్మికులు ఆవేదన చెందారని తెలిపారు. మున్సిపాలిటీ పారిశుద్ధ కార్మికులకు చెల్లిస్తున్న విధంగా గ్రామపంచాయతీ కార్మికులకు 21000 చెల్లించాలని అన్నారు. టెండర్ విధానం రద్దు 132, 142 జీవో అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీనియార్టీ ప్రకారం కార్మికులను పర్మినెంట్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. తక్షణం సమస్యలు పరిష్కారం చేయకపోతే ఆందోళనకి సిద్ధమవుతున్నట్లు తెలియజేశారు

## జన గణన సర్వేను ఖచ్చితంగా నిర్వహించాలి : జగదీశ్వరి



**జియ్యమ్మవలస , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** జనగణన ప్రక్రియలో భాగంగా మొదటి విడతగా చేపట్టనున్న సర్వేను సిబ్బంది అందరూ సక్రమంగా నిర్వహించాలని ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి సూచించారు. శనివారం నాడు గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగదీశ్వరి మాట్లాడుతూ, దేశ అభివృద్ధి మరియు భవిష్యత్తు ప్రణాళికల రూపకల్పనకు జనాభా గణన అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఎన్యూమరేటర్లు క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటిని సందర్శించి, ఎటువంటి తప్పులు లేకుండా ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్ పర్సన్ కద్రక కళావతి, మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు తహసీల్దార్ శేఖరం, గణాంక శాఖ అధికారులు, ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి సూర్య ఘర్ ఎస్ సి/ఎస్ టీ యోజన పథకం అందరూ వినియోగించుకోవాలి



**గాజువాక , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** విశాఖ జిల్లా లో మొదటిగా మా గాజువాక నియోజకవర్గం లో ప్రారంభించడం సంతోషకరం అని పల్లా శ్రీనివాసరావు ఎమ్ ఎల్ ఏ , ఆంధ్ర ప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. గాజువాక నియోజకవర్గం, 75వ వార్డ్, పెద గంట్యాడ మండలం, చిన కోరాడ ఎస్ సి కాలనీ లో ప్రధానమంత్రి సూర్య ఘర్ ఎస్ సి / ఎస్ టీ యోజన పథకంలిగాజువాక నియోజకవర్గం ఎమ్ ఎల్ ఏ పల్లా శ్రీనివాసరావు పెదపూడి అప్పలస్వామి, సుధదంపతుల ఇంటి వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సూర్య ఘర్ పథకం చాలా ఉపయోగకరం అని, దీనిని అందరూ వినియోగించుకోవాలి, ప్రస్తుతం 200 యూనిట్లు వరకు ఉచితంగా అందిస్తున్నారని, సుమారు ఈ మండలంలో 350 మంది లబ్దిదారులు కు ఈ పథకం కు అర్హులుగా ఉన్నారని, త్వరలో అందరికీ అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి సి సి బి చైర్మన్ కోన తాతారావు, రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ మొల్లి పెంటిరాజు, 75వ వార్డ్ మాజీ కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి రమణ, ఏ పి ఇ పి డి సి ఎల్ అధికారులు యస్ ఇ శ్యామ్ బాబు , డి ఇ ఇ , ఏ డి ఇ పెద గంట్యాడ ఏఈ రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు. మరియు గాజువాక నియోజకవర్గం ఏ స్సీ సెల్ అధ్యక్షులు వంగలపూడి అప్పలరాజు, 75వ వార్డ్ అధ్యక్షులు నమ్మి అప్పారావు, ప్రధానకార్యదర్శి ములకలపల్లి పెంటయ్య, బీజేపీ అధ్యక్షులు కిల్లాని ముసలయ్య , క్లస్టర్ ఇంచార్జ్ ఉరుకూటి అప్పలరాజు, పెద్దాడ సోము నాయుడు, టేకేటీ అప్పారావు, వర లక్ష్మి, జనసేన జ్యోతి రెడ్డి, కణితి సన్యాసమ్మ, పెద్దాడ సరోజిని, సిమునిరి శ్రీను, ఊరుకూటి అప్పారావు, ముదుర్తి సాంబ, నక్క గంగరాజు, కడవల రమణ, నమ్మి పుష్పలత, అందిబోయిన రామునాయుడు, చౌదరి, మొల్లి అప్పలనాయుడు, టేకేటీ అప్పలరాజు, మొల్లి రమణ, మొల్లి సోమునాయుడు, చిన కోరాడ రాజ కాలనీ గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఏ పి ఇ పి డీసీ అధి కారులు శ్యాంబాబు, నాయుడు, రాజేందరప్రసాద్, మాధవి పాల్గొన్నారు.

## హుకుంపేటలో పాఠశాల ఐరన్ ప్లేట్ల వ్యవహారం కలకలం..విచారణకు డిమాండ్

**హుకుంపేట , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** హుకుంపేట మండలంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన ఐరన్ ప్లేట్లు, నాంది సంస్థ అందించిన ప్లాస్కోలు పాత ఇనుప సామాన్లుగా అమ్మకానికి వెళ్లిన ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. ఈ వ్యవహారానికి సంబంధించిన దృశ్యాలు డిస్పోజల్ కేంద్రంలో తూకం వేస్తున్న సమయంలో వెలుగులోకి రావడంతో విషయం బయటపడింది. మండల కేంద్రంలోని పాఠశాల ప్రాంగణం నుంచి స్వచ్ఛ రథం వాహనంలో ప్లేట్లను తరలించినట్లు సమాచారం. అనంతరం అవి పాత ఇనుప సామాన్లు కొనుగోలు చేసే కేంద్రానికి చేరుకొని



బస్తాల్లో వేసి తూకం వేస్తున్న దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ పరిణామాలతో ప్లేట్లు అధికారిక విధానంలోనే డిస్పోజ్ చేశారా లేదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ పథకాల కింద విద్యార్థులకు అందించే సామగ్రిని తొలగించేందుకు నిర్దిష్ట నిబంధనలు ఉండటంతో అవి పాటించారా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా, ఈ ప్లేట్లను ఐదు సంవత్సరాల గడువు పూర్తి కాకుండా అమ్మడం నిబంధనలకు విరుద్ధమని కొంత మంది విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపించి నిజానిజాలు వెలికి తేయాలని ప్రజా సంఘాలు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై సంబంధిత ఏటిడబ్ల్యు ఓ ను సంప్రదించే దుకు ప్రయత్నించగా స్పందన లభించలేదు. అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు


## మదనగరువుకు మంచినీటి సమస్య పరిష్కారం

**దేవరావల్లి , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** చింతలపూడి పంచాయతీ శివారు మదన గరువు గ్రామంలో త్రాగునీటి కోసం ఆదివాసీ గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతూ మమ్ములను మనుషులుగా గుర్తించి మంచినీళ్ళు ఇవ్వండి! మహా ప్రభో అంటూ గత నెల 29న చేతులు జోడించి చేపట్టిన నిరసనకు ఫలితం దక్కింది. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఆర్ బ్ల్యు ఎస్ అధికారులు స్పందించి శాశ్వతంగా మంచినీటి సమస్య పరిష్కారం కోసం 30 లక్షలు నిధులు మంజూరు చేసి బోర్లు వేస్తున్నారు. జల్ జీవన్ మీషన్ ద్వారా ప్రతి ఇంటికి కోళాయి కోసం మంచి నీళ్లు ఇవ్వడానికి 28 లక్షలు హెండ్ బోరుకు మండల పరిషత్ నిధులు ద్వారా 2 లక్షలు మొత్తం 30 రూపాయలతో మంచినీటి సమస్య పరిష్కారం కోసం నడుం బిగించారు. దీంతో గిరిజనులు ఆనందోత్సోవంతో అధికారులకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న, మండల కార్యదర్శి బి. టి దొర



ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాంగి కన్నయ్య, పాంగి రామన్న, మామిడి చిన్నయ్య, పాంగి పెదభీమన్న, పాంగి చిన భీమరాజు, పాంగి సన్యాసమ్మ, పి. దేముడమ్మ, సూకూరి లక్ష్మీ, మామిడి సీతమ్మ తో పాటు గిరిజనులు మహిళలు పాల్గొన్నారు.

## టిడిపి నేత దొడ్డి శ్రీనివాసరావు కు మాతృవియోగం



**మునగపాక , ఏప్రిల్ 11 (మనసు లో మాట) :** అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు, మునగపాక మండల టిడిపి మాజీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు తల్లి దొడ్డి జగ్గయ్యమ్మ గుండెపోటుతో శుక్రవారం మరణించారు. జగ్గయ్యమ్మ గతంలో నాగులపల్లి పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా కూడా పోటీ చేశారు. గ్రామంలో జరిగే ఎటువంటి సామాజి కార్య క్రమాల్లోనైనా మీ ముందుండేది. ఎప్పుడు ప్రజలతో మమేకమై ప్రజల మధ్య ఉండే జగ్గయ్యమ్మ అకాల మరణం చెందడం నాగులపల్లి గ్రా మాన్ని శోక సముద్రంలో ముం చేసింది. శనివారం ఉదయం ఆమె అంత్యక్రియలు నిర్వహిఒచారు. ఈ అంత్యక్రియల్లో వందలాదిమంది ప్రజలు పాల్గొని చివరిసారిగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్య నారాయణ, ఎలమంచిలి శాసనసభ్యు డు సుందరపు విజయ్ కుమార్ సోదరుడు జనసేన పార్టీ ఉత్తరాంధ్ర ఇన్చార్జి సుందరపు వెంకట సతీష్ పలు పార్టీల నేతలు కార్యకర్తలు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

# లీగల్, పోలీసు వ్యవస్థలు సక్రమంగా ఉంటేనే ప్రజాస్వామ్యం

## పబ్లిక్ ప్రాసిక్యూటర్ల వర్క్ షాప్ లో హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత

**కంచరపాలెం , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** లీగల్, పోలీసు వ్యవస్థలు సక్రమంగా ఉంటేనే ప్రజాస్వామ్యం పటిష్టంగా ఉంటుందని హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అభిప్రాయం పడ్డారు. ఆంధ్రప్రదేశ్ ప్రాసిక్యూషన్ విభాగం ఆధ్వర్యంలో శనివారం సిరిపురం సమీపంలోని ఓ హోటల్లో జరిగిన "మానవ అక్రమ రవాణా, బానిస కార్మిక వ్యవస్థ (రద్దు) చట్టం, 1976" అంశంపై జరిగిన వర్క్షాప్ కు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సదస్సులో ఆమె మాట్లాడుతూ ఈ వర్క్ షాపుకు శ్రీకాకుళం నుంచి గుంటూరు వరకు, రెండు తెలుగు రాష్ట్రాల పీపీలు విచ్చేశారన్నారు. ఇటువంటి కార్యక్రమం చేపడుతున్న ఐ జె ఎం కు ఆమె అభినందనలు తెలిపారు. బాధితులకు అన్యాయం జరిగినప్పుడు పోలీస్ స్టేషన్ ను ఆశ్రయిస్తూ ఉంటారని, అయితే అక్కడ న్యాయం జరగలేదని తమ దగ్గరికి వస్తూ ఉంటారన్నారు. న్యాయం చేయాలంటే ఒక ప్రాసెస్ ఉంటుందని, బాధితులు గ్రహించాలని సూచించారు. టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న నిందితులు కూడా అదే విధంగా నేరాలు చేస్తున్నారని తెలిపారు. బాండెండ్ లేబర్ లో కూడా చిన్నారులు మహిళలు ఉంటున్నారని, హ్యూమన్ ట్రాఫికింగ్ లో కూడ అధికంగా వారే ఉన్నారని తెలిపారు. లీగల్ టీం, ప్రాస్యూటర్స్ టీం సంయుక్తంగా పనిచేసి నిందితులకు శిక్ష పడేలా చూడాలని కోరారు. నిందితుల తరుపున నిలబడే న్యాయవాదుల కన్నా దీటుగా పీపీలు ఉండాలని పిలుపునిచ్చారు. నేరం జరి గిన గోల్డెన్ అవర్ లో పోలీసులు సద్వినియోగం చేసుకుని దర్యాప్తు చేయడం ఎంత ముఖ్యమో, పీపీలు కూడా అందులో భాగ స్వామ్యం కావడం అవసరమన్నారు. పోక్సో కేసుల్లో బెయిల్ రాకుండానే నిందితులకు ఆరేడు నెలలలోనే శిక్షలు



పడుతున్నాయని, ఇందులో పోలీసుల, పీపీల కృషి మరువలేనిదన్నారు. పదో తరగతి ఫెయిల్ అయినవారు విదేశాలలో ఉద్యోగాలని మలేషియా, థాయిలాండ్ వంటి దేశాలకు వెళ్లి సైబర్ నేరాల పనులు చేస్తున్నారని, ఇటీవల వారిని గుర్తించి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సహాయంతో 180 మందిని విముక్తి చూసి అక్కడ నుండి స్వదేశానికి తీసుకు వచ్చామన్నారు. గత ఐదు, ఆరు సంవత్సరాలుగా మాయమైన 900మంది పిల్లలను గుర్తించి వారి కుటుంబ సభ్యులకు అప్పగిం చడం జరిగిందన్నారు. విశిష్ట అతిథి పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ మాట్లాడుతూ బాండెడ్ లేబర్, హ్యూమన్ ట్రాఫికింగ్ అనేది ఎంత పెద్ద సమస్యలు అన్నవి చాలామందికి తెలియదని, అవి సామాన్య విషయాలుగా చూస్తున్నారన్నారు. సుప్రీం కోర్టు ఒక కేసులో ఒక ప్రశ్న వేసిందని, మినిమం వెజ్ కన్నా తక్కువగా చెల్లిస్తే, అది అన్యాయమే అని పేర్కొందని, అటు వంటి ఎలిగేషన్ వచ్చినప్పుడు, అందులో కాంట్రాక్టు లేబర్ ఇష్యూ ఉందా లేదా చూడాలని సూచిం చిందని గుర్తు చేశారు. భయం వలన, మరి దేని వలనో బాధితులు పై సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లడం లేదన్నారు. బాండెడ్ లేబర్ బాధితులు ఆడియో ద్వారా గాని, మొబైల్ ద్వారా గాని ఫిర్యాదు చేయువచ్చున్నారు. హ్యూమన్ ట్రాఫికింగ్ కేసుల్లో కూడా పై విధంగా ఫిర్యాదు చేయవచ్చుని, ఇన్ కెమెరా పెట్టకూడదని సుప్రీంకోర్టు పేర్కొందన్నారు. న్యాయ పరంగా బాధితులకు నష్టపరిహారం అందేలా చూడాలన్నారు. ఏ అధికారులైనా బాధితులను కాపాడి న్యాయం చేస్తున్నామా లేదా అన్నది చూడాలన్నారు. బాండెడ్ లేబర్, హ్యూమన్ ట్రాఫికింగ్ అన్నవి ఆర్గనైజింగ్ నేరాలని అని అభిప్రాయపడ్డారు. మీడియా కూడా ఇటువంటి విషయాలు అధికారులకు, పోలీసులకు గైడ్ చేసే విధంగా ఇన్వెస్టిగేషన్ వార్తలు రాయలని సూచించారు. పోలీసులు, లాయర్స్, మీడియా కలిసి 3 పిల్లర్స్ గా పని చేయాలన్నారు. సుప్రీం కోర్టు గైడ్ లైన్స్ ను సిపి వివరించారు. వర్క్ షాప్ ను పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వినియోగించుకోవాలని సూచించారు. వర్క్ షాప్ లో ఐజేఎం స్టేట్ డైరెక్టర్ క్లెమెంట్ డేవిడ్, ఏపీ ప్రాసిక్యూషన్స్ డైరెక్టర్ రామకోటేశ్వరరావు, తదితరులు ప్రసంగించగా, అధిక సంఖ్యలో పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ పాల్గొన్నారు.





# సబ్బవరం లో అట్టహాసంగా మండల జనసేన పార్టీ అధ్యక్షుడి కర్రి కనకరాజు జన్మదిన వేడుకలు




**సబ్బవరం, ఏప్రిల్ 11 (మనసులో మాట) :** మండల కేంద్రమైన సబ్బవరంలో జనసేన పార్టీ అధ్యక్షుడు కర్రి కనకరాజు పుట్టిన రోజు వేడుకలు శనివారం కూటమి నేతలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ వేడు కలకు ముఖ్య అతిథులుగా పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సోదరుడు వెంకటేశ్వరరావు, బిజెపి నేత చొక్కాకుల వెంకటరావులు హాజరయ్యారు.కూటమి పార్టీలనేతలు,కార్యకర్తల నడుమ ఎంతో వేడుకగా జరిగిన సందర్భంగా కనకరాజు" బర్త్డే కేక్ కట్ చేసి అతిథులు తినిపించారు. ఈ సందర్భంగా మీడియా తో పంచకర్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, కనకరాజు మండల పార్టీ అధ్యక్షుడు గా పనిచేస్తూ, కూటమి పార్టీ లను సమన్వయం చేస్తూ పనిచేస్తున్నారని అభినందించారు. భవిష్యత్తులో కనకరాజు మరింత బాధ్యతగా పనిచేసి కూటమి ప్రభుత్వం పథకాలు ప్రజల్లోకి వెళ్ళేలా చేయాలని పిలుపు నిచారు. బిజెపి నేత చొక్కాకుల వెంకటరావు మాట్లాడుతూ, జనసేన పార్టీ అధ్యక్షుడు కనకరాజు అతిచిన్న వయసులో పెద్ద బాధ్యతలు నిర్వహిస్తూ, సక్సెస్ అయ్యారని అభినందించారు. దుశ్శాలువలు కప్పి పూల బోకెలతో ఘనంగా సత్కరించారు. తనకు బర్త్ డే గ్రీటింగ్స్ తెలిపిన కూటమి నేతలు ,కార్యకర్తలకు కనకరాజు కృతజ్ఞతలు తెలిపారు. కార్య క్రమంలో జనసేన పార్టీ నేతలు ఇందలి వెంకటరమణ, బలిరెడ్డి అప్పారావు, మిడతాడ మహాలక్ష్మి నాయుడు, దొడ్డి ప్రకాష్,బైలపూడి దేముడు బాబు,రోమాల చంద్ర శేఖర్, బోకం స్వావి ఎనాయుడు,సీరం అప్పలరాజు,దుర్గినాయుడు బంతి కోళ్ల పద్మ, గొర్లి కుమారస్వామి, గవర అప్పారావు, గవర సత్తిబాబు, టి.శేఖర్, పల్లె మంగరాజు, పల్ల రమణ,ప్రసాద్ ,బలిరెడ్డి కృష్ణం రాజు, పాల్గొన్నారు.

## ఇరాన్ మహిళలకు ముస్లిం వెల్ఫేర్ సొసైటీ సభ్యుల ఆర్థిక సహాయం



**కంచరపాలెం , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** పశ్చిమ ఆసియాలో యుద్ధం కారణంగా విశాఖలో చిక్కుకున్న ఇరానీ మహిళలకు ముస్లిం వెల్ఫేర్ సొసైటీ సభ్యులు శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో ఆర్థిక సహాయం అందించారు. విశాఖలో ఫార్మా డి విద్యను అభ్యసించడానికి ఇరానీ మహిళలు వచ్చినట్టు సభ్యులు వెల్లడించారు. వక్ఫ్ బోర్డ్ చైర్మన్ పిలుపు మేరకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నట్టు మక్కా మసీదు చైర్మన్ షేక్ అబ్దుల్ మునీర్ ఈ సందర్భంగా తెలిపారు. ఇరాన్ మహిళలకు 1.50 లక్షల ఆర్థిక సహాయాన్ని ముస్లిం వెల్ఫేర్ సొసైటీ సభ్యుల తరపున ఇచ్చినట్టు ఆయన వెల్లడించారు. ఆర్థిక సహాయంతో ఆనందం వ్యక్తం చేసి ఇరానీ మహిళలు భావోద్వేగానికి గురి కావడం విశేషం. ఈ మేరకు వారంతా ముస్లిం వెల్ఫేర్ సొసైటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు సయ్యద్ అమీర్జాన్. విక్రమ్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

# చందనోత్సవం నిర్వహణకు ఎస్ఓపీ ప్రకారం పక్కా ప్రణాళిక

**ఆన్లైన్ టికెట్లకు ప్రాధాన్యం ఇస్తూ..క్యూ లైన్లు, భద్రత, వసతులపై**

**ప్రత్యేక దృష్టి సారించాం : ఇన్ఛార్జి మంత్రి డీబీవీ స్వామితో కలిసి వివరాలు వెల్లడించిన ఆనం రామనారాయణరెడ్డి**



**విశాఖ సిటీ , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** ఈ నెల 20న జరగనున్న చందనోత్సవ వేడుక నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ఎస్ఓపీ ప్రకారం ప్రణాళికలు రూపొందించి, పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. ఏర్పాట్లపై శనివారం విశాఖపట్టణం కలెక్టరేట్లో సమీక్షించిన అనంతరం విలేకరుల సమావేశంలో లక్ష్మీ నరసింహ స్వామి చందనోత్సవం నిర్వహణపై పలు కీలక అంశాలను ఇన్ఛార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామితో కలిసి ఆయన వివరించారు. చందనోత్సవాన్ని సజావుగా నిర్వహించేందుకు ఇప్పటికే జిల్లా కలెక్టర్, సీపీ, ఇన్చార్జి మంత్రి సహా అధికారులు పలుమార్లు సమీక్షలు నిర్వహించి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ముగ్గురు మంత్రులతో కూడిన సబ్ కమిటీని ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ప్రధాన ఉత్సవాలపై నిరంతర పర్యవేక్షణ చేస్తున్నట్లు వివరించారు. అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఇన్చార్జ్ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, హోం మంత్రి వంగలపూడి అనిత తో కలిసి ఏర్పాట్లపై సమగ్రంగా చర్చించినట్లు తెలిపారు. దాదాపు 75-80 శాతం ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయని, ఈ నెల 15వ తేదీ నాటికి ఎస్ఓపీ ప్రకారం అన్ని పనులు పూర్తి చేసి, 19వ తేదీ కల్లా తుది ఏర్పాట్లు సిద్ధం చేస్తామని వెల్లడించారు. చందనోత్సవం సందర్భంగా 19వ తేదీ సాయంత్రం 7 గంటల నుంచి సాధారణ దర్శనాలను నిలిపివేసి, ఆలయ శుద్ధి కార్యక్రమాలకు సమయం కేటాయిస్తామన్నారు. రాత్రి 1 గంట తర్వాత ఆలయ అనువంశిక ధర్మకర్త కుటుంబ సభ్యులు, పూసపాటి అశోక్ గజపతి రాజు కుటుంబానికి మొదటి దర్శనం కల్పించి, అనంతరం ప్రభుత్వ లాంఛనాల తో పట్టు వస్త్రాల సమర్పణ జరుగుతుందని వివరించారు. భక్తుల సౌలభ్యం కోసం ఈసారి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. వికలాంగులు, వృద్ధులకు ప్రత్యేక దర్శన స్లాట్లు కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. అన్ని దర్శన టికెట్లను స్లాట్ విధానంలో జారీ చేసి, సమయానికి అనుగుణంగా భక్తులు రావాలని సూచించారు. టికెట్లు, వాహన పాస్లపై క్యూఆర్ కోడ్లను అమలు చేస్తూ.. పార్కింగ్, మార్గదర్శక సమాచారం సులభంగా అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు చెప్పారు. ప్రోటోకాల్, వీఐపీ టికెట్లు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జారీ చేయనున్నట్లు వెల్లడించారు. ఆన్లైన్ టికెటింగ్కు ప్రాధాన్యం పెంచుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు 70-80 శాతం టికెట్లు ఆన్లైన్లోనే జారీ చేయనున్నట్లు తెలిపారు. క్యూ లైన్లను ఐదు విభాగాలుగా ఏర్పాటు చేసి, ఒక్కో క్యూ లైన్లో సుమారు 21 వేల మంది వరకు భక్తులు దర్శనం చేసుకునేలా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. హోల్డింగ్ ఏరియాల ద్వారా రద్దీ నియంత్రణ చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. భక్తులకు తాగునీరు, మజ్జిగ, పాలు, బిస్కెట్లు వంటి సౌకర్యాలను ఆలయ యంత్రాంగంతో పాటు వాలంటరీ సంస్థల సహకారంతో అందించనున్నట్లు చెప్పారు. "స్వామి వారి సేవకులు" పేరుతో శిక్షణ పొందిన వాలంటీర్లను వినియోగించనున్నట్లు వెల్లడించారు. భద్రతా పరంగా సీసీ కెమెరాలతో పాటు ఆధునిక కృత్రిమ మేధస్సు సాంకేతికతను వినియోగించి భక్తుల రాకపోకలను పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. ప్రతి గంటకు భక్తుల సంఖ్యపై నివేదికలను ప్రభుత్వానికి అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. విభాగాల మధ్య సమన్వయం అత్యంత కీలకమని, కలెక్టర్, పోలీస్, దేవాదాయ శాఖలు కలిసి పనిచేస్తేనే ఉత్సవం విజయవంతమవుతుందని మంత్రి స్పష్టం చేశారు. ఉత్తరాంధ్రలో అత్యంత వైభవంగా జరిగే ఈ చందనోత్సవాన్ని విజయవంతం చేయడానికి ప్రజలు, మీడియా సహకారం అందించాలని కోరారు. విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్, పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు హరిజవహర్ లాల్, రామచంద్రమోహన్, దేవస్థానం ఈవో వెంకటరావు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామీణ రోడ్లు కళకళ



**మునగపాక , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** జాతీయ ఉపాధి హామీ నిధులతో గ్రామీణ రహదారులకు మోక్షం లభించింది. ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ సహకారంతో మునగపాక గ్రామానికి రెండు కోట్ల 30 లక్షలు నిధులు మంజూరయ్యాయి. ఇప్పటికే జగనన్న, ఇందిరమ్మ కాలనీలో మాజీ సర్పంచ్ దిమ్మల అప్పారావు ఆధ్వర్యంలో వర్కులు పూర్తయ్యాయి. ప్రస్తుతం పంట పొలాల్లోకి వెళ్లే కొత్త మహాలక్ష్మి అమ్మవారి మార్గంలో 32 లక్షలతో సిసి రోడ్డు ఏర్పాటు చేస్తున్నారు. పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసి సీసీ రోడ్ల ఏర్పాటుకు పూర్తిస్థాయిలో సహకారం అందించిన ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ కు రైతులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ని కలిసిన ఎమ్మెల్యే బేబీనాయన



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 :** బొబ్బిలి శాసనసభ్యులు ఆర్.వీ. ఎస్.కె.కె. రంగారావు (బేబీ నాయన) ఈరోజు ఉదయం శ్రీకాకుళంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రివర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా బొబ్బిలి నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే: ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ బంగార్రాజు



**నెల్లిమర్ల , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** నెల్లిమర్ల నగరపంచాయతీ టిడిపి కార్యాలయంలో శనివారం జ్యోతిబాపూలె జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కర్రోతు బంగార్రాజుతో పాటు, టిడిపి సీనియర్ నాయకులు సువ్వాడ రవిశేఖర్, కంది చంద్రశేఖరరావు, పతివాడ అప్పలనారాయణ, ఆకిరి ప్రసాదరావు పూలె చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. కర్రోతు బంగార్రాజు మాట్లాడుతూ, సామాజిక సమానత్వం, మహిళా విద్య కోసం పూలే చేసిన కృషిని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకలో నాయకులు లెంక అప్పలనాయుడు, కర్రోతు సత్యనారాయణ, తాడ్డి సత్యనారాయణ, గురాన చక్రీధర్, చందక గౌరి, పొడుగు కృష్ణవేణి, పడాల చిన్నారావు, రెడ్డి వేణు, బయిరెడ్డి కల్యాణ్ చక్రవర్తి, కాళ్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జలధార- జలహారతి కార్యక్రమం నిర్వహించాలి : ఎంపీడీవో కె.రామకృష్ణారాజు



**నెల్లిమర్ల , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** మండలంలో అన్ని గ్రామాల్లో జలధార -జల హారతి కార్యక్రమం నిర్వహించాలని ఎంపిడిఓ కె. రామకృష్ణ రాజు సూచించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జలధార-జల హారతి పై నీటి పారుదల శాఖ, గ్రామీణ ఉపాధి హామీ పథకం అధికార్లు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రామకృష్ణ రాజు మాట్లాడుతూ జలధార-జలహారతి కార్యక్రమం ద్వారా నీటి వనరులు పెంచడానికి ప్రభుత్వం కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. ముఖ్యంగా భూగర్భ జల మట్టాన్ని గణనీయంగా పెంచడం, గరిష్ట ఉపరితల నీటితో జలవనరుల న్నీకలకలలాడేలా చేయడమే జలదార-జలహారతి లక్ష్యమని పేర్కొన్నారు.కాగా జలధార-జలహారతి పనుల ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయాలని చెరువులు, సాగునీటి కాలువల్లో పూడికలు తీయడం, చెరువు గట్లను బలోపేతం చేయడం, నీరు వృధాగా పోకుండా అరికట్టడం, భూగర్భ జలమట్టాన్ని పెంచే కట్టడాలు నిర్మాణం చేపట్టాలని చెప్పారు. జల ధార -జల హారతి కార్యక్రమం ఇరిగేషన్, ఎన్ ఆర్ ఈ జి ఎస్, రెవిన్యూ శాఖ సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ పథకం ఎపిఓ సి హెచ్. రామారావు, ఇరిగేషన్ ఎఈ కనకమహాలక్ష్మి,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడొద్దు : సిఐ జి.రామకృష్ణ



**నెల్లిమర్ల , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** ప్రస్తుత సమాజంలో టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరగాళ్లు కొత్త పంథాల్లో ప్రజలను మోసం చేస్తున్నారని, వీటి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని నెల్లిమర్ల సిఐ జి. రామకృష్ణ సూచించారు. శనివారం నెల్లిమర్ల పట్టణంలోని పింఛనుదారుల భవనంలో ఎస్ఐ బి. గణేష్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐ రామకృష్ణ, ముఖ్యంగా వృద్ధులు, పింఛనుదారులు సైబర్ మోసాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సిబిఐ పోలీస్ లేదా కస్టమ్స్ అధికారులమంటూ వీడియో కాల్స్ చేసి, మిమ్మల్ని 'డిజిటల్ అరెస్ట్' చేస్తున్నామని భయపెట్టి డబ్బులు డిమాండ్ చేస్తే నమ్మ వద్దని సిఐ సూచించారు. చట్టంలో డిజిటల్ అరెస్ట్ అనే పదం లేదని ఆయన స్పష్టం చేశారు. అపరిచిత వ్యక్తులకు మీ ఏటీఎం కార్డు ఇవ్వడం కానీ, పిన్ నంబర్ చెప్పడం కానీ చేయవద్దన్నారు. బ్యాంక్ అధికారులు ఎప్పుడూ మీ వ్యక్తిగత వివరాలు అడగరని గుర్తుంచుకోవాలి. వాట్సాప్ లేదా ఎస్ఎంఎస్ ద్వారా వచ్చే ఆకర్షణీయమైన లింకులను క్లిక్ చేయ వద్దని, అలా చేయడం వల్ల మీ ఫోన్ డేటా, బ్యాంక్ ఖాతా సైబర్ నేర గాళ్ల వశమవుతుందని హెచ్చరించారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

## - పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి..జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్



**కంచరపాలెం , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు నగరంలో శనివారం ఘనంగా జరిగాయి. ముందుగా వాల్తేర్ మెయిన్ రోడ్డు, న్యూ కోర్టు కాంప్లెక్స్ సమీపంలోని పూలే విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పూలే ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పురుషులతో పాటు మహిళలు కూడా చదువుకోవాలని తన భార్య స్థాపించిన బాలికల పాఠశాల స్థాపనలో పూలే పాత్ర ఉందని తెలిపారు. సమ సమాజం కోసం పూలే పరితపించారని కొనియాడారు. ఈ వేడుకల్లో ఆయనతో పాటు రాష్ట్ర సమాచార కమిషనర్ పి.ఎస్. నాయుడు కూడా పాల్గొని నివాళులర్పించారు.

**సిపిఐ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు..**

సిపిఐ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె రెహిమాన్ మాట్లాడుతూ కులవక్షకు వ్యతిరేకంగా, స్త్రీ శిశు, బహుజన విద్య కొరకు, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా, వితంతు పునర్వివాహాలను ప్రోత్సహిస్తూ, భార్య సావిత్రిబాయి పూలేతో సత్యశోధకు సమాజ్ వంటి సంస్థను స్థాపించి ప్రజలందరూ ఒక్కటే అనేభావజాలాన్ని వ్యాప్తి చేశారని కొనియాడారు. పూలే, భార్యతో 1841లో మహారాష్ట్ర పూణేలో దేశంలోనే మొదటి మహిళ బాలికల పాఠశాల స్థాపించారన్నారు. విద్య కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో కేటాయిస్తున్న వాటా తక్కువగా ఉంది, పిల్లలకు మధ్యాన భోజనం అందించవల్సిన పౌష్టికాహార కొరతను చూసి ప్రపంచదేశాల ముందు భారతదేశాన్ని హేళన చేసే విధంగా ఉందన్నారు. పిల్లలకు, మహిళలకు అందించవల్సిన విద్య, వైద్యం, ఆహారంపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుల అత్తిలి విమల, జిల్లా సహాయ కార్యదర్శి పి.చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులు ఎం. మన్మధరావు, సియన్. క్షేత్ర పాల్ రెడ్డి, నాగభూషణ రావు, తదితరులు పాల్గొన్నారు.

# వడ్లపూడిలో బిజేపి మన ఊరు - మన జెండా నూతన జెండా ఆవిష్కరణ



**గాజువాక , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** కూర్మన్నపాలెం వుడా ఫేజ్ 7 కూడలిలో బిజేపి మన ఊరు మన జెండా కార్యక్రమంలో భాగంగా బిజేపి నూతన జెండా ఆవిష్కరణ బిజేపి సీనియర్ నాయకులు దామా సుబ్బారావు సౌజన్యంతో జరిగింది. ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు పరశురామరాజు పాల్గొన్నారు. ఆయన చేతుల మీదుగా జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజేపి 47వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా ఉన్న 98 వార్డుల్లో నూతన జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగా వడ్లపూడి మండలం అధ్యక్షులు అశోక్ చేబ్రోలు సౌజన్యంతో వారి అధ్యక్షతన దువ్వాడ సెక్టార్ 1 ఆనంద్ కూడలి లో జెండా జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జ్ రాష్ట్ర మీడియా పేనలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు ,జిల్లా ప్రధాన కార్యదర్శి సిరసపల్లి నూకరాజు ,గూటూరు శంకర రావు ,బాటా శ్రీనివాస రావు ,పొలిమేర శ్రీనివాసరావు, మహేష్,గరికిన పైడిరాజు ,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# కొత్త గాజువాక లో బిజేపి మన ఊరు - మన జెండా నూతన జెండా ఆవిష్కరణ

**గాజువాక , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** కొత్త గాజువాక మండలం కణితి రోడ్డు వంటిల్లు కూడలిలో మన ఊరు మన జెండా కార్యక్రమంలో భాగంగా బిజేపి నూతన జెండా ఆవిష్కరణ నియోజకవర్గం ఇంచార్జి మరియు రాష్ట్ర మీడియా పేనలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు సౌజన్యంతో జరిగింది. ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు పరశురామరాజు పాల్గొన్నారు. ఆయన చేతుల మీదుగా జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజేపి 47వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి వార్డులో నూతన జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగా కొత్త గాజువాక మండలం అధ్యక్షులు ఒమ్మి రంగనాయకులు అధ్యక్షతన జెండా పండుగ జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు గూటూరు శంకరరావు,బాటా శ్రీనివాసరావు,నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు రాష్ట్ర 17వ మహాసభలను జయప్రదం చేయండి

## - పోస్టర్ ఆవిష్కరణలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కేఎస్ వి కుమార్




**కంచరపాలెం , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** ఈ నెల ఏప్రిల్ 17నుండి 19వ తేదీ వరకు నంద్యాల పట్టణంలో జరగనున్న సిఐటియు రాష్ట్ర 17వ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కే ఎస్ వి కుమార్ కోరారు. ఈ మేరకు శనివారం జగదాంబ జంక్షన్, సిఐటియు ఆఫీసులో జరిగిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కుమార్ మాట్లాడుతూ సిఐటియు రాష్ట్ర మహాసభలు నంద్యాలలో మొట్టమొదటిసారి జరుగుతు న్నాయన్నారు. ఈ మహాసభ ప్రారంభం రోజున ఏప్రిల్ 17 ఉదయం 10 గంటలకు వేలాది మందితో కార్మిక మహా ప్రదర్శన, బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ మహాసభలకు సిఐటియు అఖిలభారత ప్రధాన కార్యదర్శి ఎలమరియం కరీం, సిఐటియు అఖిల భారత మాజీ అధ్యక్షురాలు డాక్టర్ కే హేమలత, కోశాధికారి సాయిబాబా ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారన్నారు. ఈ మహాసభల్లో కార్మిక వర్గం ఎదుర్కొం టున్న అనేక సమస్యలపై చర్చించి పోరా టాలు రూపొందిస్తా మన్నారు. ముఖ్యంగా ఈ రాష్ట్రంలో గత 15 సంవత్స రాల నుంచి షెడ్యూల్ పరిశ్రమంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాల జీవోలు సవరించలేదన్నారు. ఈ 15 సంవత్సరాల కాలంలో నిత్యవసర ధరలు, రవాణా చార్జీలు ఇంటి అద్దెలు, పిల్లల విద్యా, వైద్యం ఖర్చులు విపరీతంగా పెరిగా యన్నారు. కానీ కార్మికుల జీతాలు మాత్రం పెరగలేదన్నారు. కార్మికులు ఎక్కడ పనిచేస్తున్న కనీస వేతనం 26 వేల రూపాయలు తక్కువ లేకుండా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆంధ్ర రాష్ట్రంలో అతి భారీ పరిశ్రమ విశాఖ స్టీల్ ప్లాంటును ప్రైవేటువరం చేస్తూ అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో పెడుతున్న మిట్టల్ స్టీల్ పరిశ్రమకు అవసరమైన ముడుసరుకును పైపులైన్ ద్వారా సరఫరా చేయడానికి సిద్ధపడిందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని, సొంత గనులు కేటాయించాలని, తొలగించిన కాంట్రాక్ట్ కార్మికులందరినీ విధిలోకి తీసుకోవా లని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు కోశాధికారి ఎస్ జ్యోతే స్వరరావు, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు పి వెంకట్ రెడ్డి,, సిఐటియు జిల్లా కార్యదర్శి బి జగన్ ఉపాధ్యక్షులు కే యం కుమార్ మంగళం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# పూలే ఆశయ సాధనకు పాటుపడదాం



**చోడవరం , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** మహాత్మా జ్యోతి బా పూలే అణగారిన వర్గాల అభ్యున్నతికి అహరహం కృషి చేసారని అలాంటి త్యాగధనుల ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరూ పాటు పడాలని చోడవరం ఎమ్మెల్యే కలిదిండి నాగ సూర్య సన్యాసి రాజు పిలుపు ఇచ్చారు . శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో జ్యతిబా పూలే జయంతి ని ఘనంగా నిర్వహించారు . ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## జర్రెల కొత్తూరు గ్రామంలో అంగరంగ వైభవంగా నంది పండగ కార్యక్రమం

జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పొత్తూరు విష్ణుమూర్తి



**గూడెం / సీలేరు , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** అల్లూరి జిల్లా జీకేవీధి మండలం జర్రెల పంచాయితి జర్రెల కొత్తూరు గ్రామంలో వారం రోజులు నుండి పూర్వపెద్దలు చేస్తున్నటు వంటి భక్తి శ్రద్దలు సంస్కృతి సంప్రదాయం ప్రకారంగా డప్పులు దరువులతో శివమెత్తి ఆట పాటలతో అంగరంగా వైభవంగా నంది పండుగా కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమం సోమవారం ప్రారంబించి ప్రతీరోజు సాయంత్రం భక్తి శ్రద్దలు ఆటపాటల తో ఘనంగా పాలికేలకు ఊరేగింపు జరుగుతున్నాయి ఈ పండగ యొక్క విశిష్టత గురువారం ఉదయం చేటలు పట్టి అనంతరం పుట్టకు ధూపదీపా నైవేద్యం అందించారు శుక్రవారం సాయంత్రం ఇంటింటా పాలికేలాకు ఊరేగిస్తూ పుట్టకు పూజాలు నిర్వహించారు శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు సాంప్రదాయకంగా దొంగ పోలీసు ఆటలతో పూర్వికులు చేసినట్లుగా నకిలీ కర్ర వస్తువులతో తుపాకి కత్తులు గొడ్డాలి బాణం వంటి పాత్రలతో భక్తిపూర్వకంగా డప్పు దరువులతో గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు వారం రోజులు నుండి పాండవులకు సంబంధించి చరిత్ర కలిగిన పాటలు ఏడుగురు అక్కచెల్లిలా చరిత్ర కలిగిన పాటలు గన్నికలు చరిత్ర కలిగిన పాటలు భక్తిపూర్వకంగా ప్రతీరోజు ఆట పాటలు నిర్వహించారు గ్రామం ఎల్లవేళాలు సుఖ సంతోషాలతో కలిగిఉండాలని పంట భాగ్యలు నిండుగా ఉండాలని సంప్రదాయకంగా భక్తి శ్రద్దలతో నంది పండగా వైభవంగా నిర్వహించారు.

## హరిపాలెం సర్పంచ్ లక్ష్మీకాంతం సంస్మరణ సభలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి పార్టీ కరణం ధర్మశ్రీ



**అచ్యుతాపురం , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం మండలం హరిపాలెం గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారిశెట్టి సూర్యనారాయణ భార్య హరిపాలెం గ్రామ సర్పంచ్ శ్రీమతి మారిశెట్టి సూర్యకాంతం ఇటీవల అనారోగ్య కారణంగా మరణించారు...వారి పెద్దకర్మ కార్యక్రమానికి విచ్చేసి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రభుత్వ విప్, పిఏసి సభ్యులు యలమంచిలి నియోజకవర్గం సమన్వయకర్త కరణం ధర్మశ్రీ వైఎస్సార్సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ మరియు యలమంచిలి అచ్యుతాపురం మండలం ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంటిజెడ్ వాడి సర్జికల్స్‌ను సందర్శించిన కేంద్ర మాజీ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ హర్ష్ వర్ధన్

**గాజువాక , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** అత్యున్నత శ్రేణి నైట్రైల్ పరీక్షా గ్లౌజుల (ఎన్లివా) తయారీ సంస్థ అయిన వాడి సర్జికల్స్ ను ఇటీవల భారత ప్రభుత్వ మాజీ కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ హర్ష్ వర్ధన్ సందర్శించారు. ఆయనతో పాటుగా ఏఎంటిజెడ్ విశాఖపట్నం వ్యవస్థాపకుడు ఁ సీఈఓ డాక్టర్ జితేంద్ర శర్మ సైతం హాజర్యయారు. భారతదేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చడానికి మరియు వైద్య పరికరాల తయారీ పరంగా ప్రపంచ కేంద్రంగా భారతదేశాన్ని నిలపాలనే ప్రయత్నాలలో భాగంగా భారతీయ తయారీదారులను సమీక్షించి, మార్గనిర్దేశం చేయడంలో ఈ పర్యటన ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలుస్తుంది. ఏఎంటిజెడ్ లో అందిస్తోన్న ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను డాక్టర్ హర్ష్ వర్ధన్ ప్రశంసించారు. ఆరోగ్య కార్యకర్తలు మరియు రోగులకు అవసరమైన వైద్య వినియోగ వస్తువుల పరంగా భారతదేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చాలనే లక్ష్యంతో అభివృద్ధి చేయబడిన



వాడి సర్జికల్స్‌లోని అత్యాధునిక నైట్రిల్ గ్లోవ్ తయారీ కేంద్రాన్ని చూసి ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఏఎంటిజెడ్ వంటి ప్రత్యేక సౌకర్యాలు కీలక పాత్ర పోషించడంతో, భారతదేశం అవసరమైన వైద్య వినియోగ వస్తువుల విషయంలో అభివృద్ధి చెంది, నూతన ఆవిష్కరణలు చేసి, 100% స్వయం సమృద్ధి సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. డాక్టర్ హర్ష్ వర్ధన్ ను ఇక్కడకు స్వాగతించటం, భారతదేశంలో ఆరోగ్య సంరక్షణ పరివర్తనను నడిపించడంలో ఆయన కున్న విస్తృత అనుభవం నుండి విలువైన సూచనలను అందుకోవడం మాకు దక్కిన గౌరవం" అని వాడి సర్జికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సహ వ్యవస్థాపకుడు మరియు మేనేజింగ్ డైరెక్టర్ కె. అనిందిత్ రెడ్డి అన్నారు.

ఆయనే మాట్లాడుతూ దేశీయ తయారీ అనేది కేవలం ఒక వ్యాపార లక్ష్యం మాత్రమే కాదు, జాతీయ భద్రతా ప్రాధాన్యత కూడా. వాడి సర్జికల్స్‌లో తాము ఉత్పత్తి చేసే ప్రతి గ్లౌవ్, మనల్ని రక్షించే వారిని కాపాడటానికి ఒక నిబద్ధత. ప్రపంచ పరిణామాల కారణంగా భారతదేశం అవసరమైన వైద్య వినియోగ వస్తువుల కోసం ఎన్నడూ ఇబ్బంది పడకుండా, భారతదేశంలో తయారైన అత్యుత్తమ నాణ్యత గల ఉత్పత్తులను పొందేలా ఇది నిర్ధారిస్తుంది" అని అన్నారు.

ఏఎంటిజెడ్ పర్యావరణ వ్యవస్థలో వాడి సర్జికల్స్ యొక్క లక్ష్యాన్ని - వేగవంతమైన ఆటోమేషన్‌ను మానవ-కేంద్రీకృత విధానంతో మేళవిస్తూ, ఒక్కో జత చేతి తొడుగుల ద్వారా ఒక సురక్షితమైన, మరింత స్వావలంబన కలిగిన భారతదేశాన్ని నిర్మించడంను మరింతగా ఈ పర్యటన పునరుద్ఘాటిస్తుందని అన్నారు.

## ప్రజల ముంగిటకే హోమియో వైద్యం : డాక్టర్ సృజనారాయ్

### ఘనంగా ప్రపంచ హోమియోపతి దినోత్సవం

**గూడెం / సీలేరు , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** సీలేరులో అవగాహన సదస్సు నిర్వహించిన వైద్య సిబ్బంది. వివిధ రకాల వ్యాధులను నయం చేయడంలో హోమి యోపతి వైద్యం ఎంతో ప్రభావవంతంగా పని చేస్తుందని, ప్రజలందరూ ఈ వైద్య విధానంపై అవగాహన కలిగి ఉండాలని సీలేరు హోమియోపతి వైద్యాధికారి డాక్టర్ సృజనారాయ్ అన్నారు. శుక్రవారం సీలేరులో హోమియోపతి పితామహుడు డాక్టర్ శామ్యూల్ హానిమన్ జయంతిని పురస్కరించుకుని ప్రపంచ హోమియోపతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

### హోమియోపతి వైద్యం - ప్రత్యేకతలు

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సు లో



డాక్టర్ సృజనారాయ్ మాట్లాడుతూ హోమియోపతిలోని విశిష్టతలను వివరించారు. సంపూర్ణ చికిత్స హోమియోపతి కేవలం వ్యాధి లక్షణాలకే కాకుండా వ్యక్తిత్వం భావోద్వేగాలు మరియు శారీరక కారకాలను పరిగణనలోకి తీసుకుని సంపూర్ణ వ్యక్తికి హోలీస్టిక్ ట్రీట్మెంట్ చికిత్స అందిస్తుంది. సురక్షితం దుష్ప్రభావాలు లేనిది ఈ మందులు సహజ సిద్ధమైనవి విషరహితమైనవి శిశువులు, గర్భిణీలు మరియు వృద్ధులకు కూడా ఇవి ఎంతో సురక్షితం. దీర్ఘకాలిక వ్యాధులకు పరిష్కారం సాధారణ జలుబు జ్వరం నుంచి మొదలుకొని అలెర్జీలు చర్మ వ్యాధులు, రుమటాయిడ్ ఆర్థరైటిస్ మరియు ఐ.బి.ఎస్ వంటి మొండి వ్యాధులను హోమియోపతితో నయం చేయవచ్చు. తక్కువ ఖర్చు: ఇతర వైద్య విధానాలతో పోలిస్తే హోమియోపతి మందులు సామాన్యులకు అందుబాటులో తక్కువ ధరకే లభిస్తాయి

### జీవన నాణ్యత పెంపు

క్యాన్సర్ వంటి వ్యాధులతో బాధపడేవారు సంప్రదాయ చికిత్సతో పాటు హోమియోపతిని అనుసరించడం వల్ల అలసట తగ్గి, జీవన నాణ్యత మెరుగుపడుతుందని ఆమె స్పష్టం చేశారు.

### కార్యక్రమంలో పాల్గొన్నవారు

ఈ కార్యక్రమంలో సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది స్టాఫ్ నర్స్ హేమ, ల్యాబ్ టెక్నీషియన్ శివ, ఫార్మాసిస్ట్ సాయి, హెల్త్ సెక్రటరీ గౌరీ, ఆశా కార్యకర్తలు వసంత, తులసి, దోయిమోతి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శిథిలమైన ఏఎన్ఎం సబ్ సెంటర్ భవనం

తలుపు లేక నిత్యం దర్శనమిస్తున్న మందులు పట్టించుకోని అధికారులు



**అనంతగిరి , ఏప్రిల్ 11 (మనసులో మాట) :** అల్లూరి జిల్లా అనంతగిరి మండలం లోని వాలాసి గ్రామంలో ఉన్న ఏఎన్ఎం సబ్ సెంటర్ శిథిలమై తలుపులు కిటికీలు లేక రోగులకు ఇచ్చే మందులు నిత్యం దర్శనమిస్తున్నాయి గత 40 సంవత్సరాల క్రితం నిర్మించిన సబ్ సెంటర్ భవనం పెచ్చులు ఊడిపోయి వర్షం పడితే పై నుండి నీరు కారి తలుపులు కిటికీలు పూర్తిగా పాడైపోయిన అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు ఈ నేపథ్యంలో ఆరోగ్య సిబ్బందిని వివరణ కోరగా వర్షం పడి వర్షపు నీరు కారుతున్న భయాందోళనతో శిథిలమైన భవనంలోనే విధులు నిర్వహిస్తున్నారు ఆరోగ్య సిబ్బంది తెలిపారు భవనం శిథిలమై నీరు కారుతుండడంతో రోగులకు ఇవ్వవలసిన మందులు పాడైపోతున్నాయి పాడవకుండా ఉండడం కోసం ఫ్రిడ్జ్ ఉన్నప్పటికీ నిరుపయోగంగా వేరే ఒకరి ఇంటిలో ఉంచవలసిన పరిస్థితి ఏర్పడుతుందని సిబ్బంది తెలిపారు దాంతో రోగులకు మంచినీరు అందించ వలసిన మంచినీరు ట్యాంకు అరుగు బయట దర్శనమిస్తూ నిరుపయోగంగా పడి ఉండడంతో ప్రజాధనం ప్రభుత్వమే వృధా చేస్తుందని పంచాయతీ ప్రజలు పలువురు ఆరోపిస్తున్నారు సంబంధిత అధికారులు ఈ భవన మరమ్మత్తుల కొరకు నిధులు మంజూరు చేసి మరమ్మతులు చేపట్టగలరని పంచాయతీ ప్రజలు కోరుతున్నారు